PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు నియోజకవర్గ ఇన్‌చార్జులు, మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు

8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 106 | 28 మంగళవారం జూలై 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

## పిఠాపురం అభివృద్ధి పనులపై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమీక్ష

-రోడ్లు, తాగునీరు, పారిశుద్ధ్యం, విద్య, వైద్యం, భజన మందిరాల నిర్మాణంపై అధికారులకు కీలక ఆదేశాలు

కాకినాడ జిల్లా (ప్రజా సీమ )

పిఠాపురం నియోజకవర్గంలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాల కల్పన, ప్రజా సేవల అమలుపై రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే శ్రీ పవన్ కళ్యాణ్ వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. క్షేత్రస్థాయి పరిశీలన కోసం కార్యాలయ సిబ్బందిని నియోజకవర్గానికి పంపించి, వారు సమర్పించిన నివేదికలను పరిశీలించారు.




## పార్లమెంటులో కొనసాగిన

# ప్రతిష్టంభన...

- మోడీ, అమిత్ షాల క్షమాపణలకు పట్టు
- గందరగోళం మధ్యే సభ ముందుకు పేపర్ లీకేజ్ సవరణ బిల్లు
- బిల్లును ప్రవేశ పెట్టిన కేంద్రమంత్రి జితేంద్ర సింగ్
- బిల్లు ప్రాధాన్యం దృష్ట్యా చర్చకు అనుమతించిన స్పీకర్
- విపక్ష సభ్యుల ఆందోళనతో సభను వాయిదా వేసిన స్పీకర్ ఓంబిర్లా



న్యూఢిల్లీ,జూలై27 (ప్రజా సీమ )

పార్లమెంట్ ఉభయసభల్లో గందరగోళం కొనసాగింది. విద్యార్థులపై కేసులు ఎత్తివేత మొదలు, లాఠీఛార్జికి నిరసనగా ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షాలు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తూ ఉభయ సభల్లో సభ్యులు ఆందోళనకు దిగారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ క్రమంలో ఉభయ సభలు వాయిదా పడ్డాయి. గందరగోళం మధ్యే ప్రభుత్వం పేపర్ లీకేజీల సవరణ బిల్లును లోక్‌సభలో ప్రవేశ పెట్టింది. దీనిపై మాట్లాడేందుకు స్పీకర్ ఆహ్వానించినా విపక్షాలు ముందుకు రాలేదు. నీట్-యూజీ సహా పలు పోటీ పరీక్షల్లో ప్రశ్నపత్రాల లీకేజీలు, అక్రమాలపై దేశవ్యాప్తంగా తీవ్ర విమర్శలు వ్యక్తమైన వేళ పరీక్షల భద్రతను మరింత పటిష్ఠం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక ముందడుగేసింది. ఇప్పటికే అమల్లో ఉన్న 2024 చట్టాన్ని మరింత కఠినతరం చేస్తూ యాంటీ పేపర్ లీక్(సవరణ) బిల్లును సోమవారం లోక్‌సభలో ప్రవేశపెట్టింది.

...మిగతా 2 లో...



## శాంతియుత నిరసనలు తెలిపే

# హక్కు ఉంది..!

- ఇది ప్రజాస్వామ్యంలో రాజ్యాంగ్ ఇచ్చిన భరోసా
- చీఫ్ జస్టిస్ జస్టిస్ సూర్యకాంత అభిప్రాయం

న్యూఢిల్లీ,జులై 27 (ప్రజా సీమ )

నీట్ పేపర్ లీక్ కేసుకు సంబంధించి విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్ వ్యవహారంపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును కల్పిస్తుందని, కేవలం నిరసన వ్యక్తం చేస్తున్నారనే కారణంతో పోలీసు బలప్రయోగానికి పాల్పడకూడదని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది.

...మిగతా 2 లో...



## మాజీ ఎమ్మెల్యే పెద్దికి కెసిఆర్ పరామర్శ

ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న మాజీ సిఎం

హైదరాబాద్,జూలై27 (ప్రజా సీమ )

మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డిని పరామర్శించేందుకు ఎర్రవెల్లిలోని నివాసం నుండి బయలుదేరి హైదరాబాద్‌లోని యశోద ఆస్పత్రికి చేరుకున్నారు. కేసీఆర్ యశోద ఆస్పత్రి వైద్యులతో మాట్లాడి పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని, ఆయనకు అందుతున్న చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించారు. పెద్ది కుటుంబసభ్యులకు కేసీఆర్ మనోధైర్యాన్ని అందించారు. కేసీఆర్ వెంట బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ మంత్రి, ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డితో పాటు పలువురు పార్టీ నాయకులు ఉన్నారు. రెండు రోజుల క్రితమే యశోద హాస్పిటల్‌లో వైద్య పరీక్షలు చేయించుకున్న పెద్దికి ఆదివారం హనుమకొండలోని ఇంట్లో ఉదయం 7 గంటలకు తీవ్రమైన గుండెపోటు రాగా.. ఆయన భార్య స్వప్న వెంటనే దగ్గరలోని రోహిణి హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. కార్డియాలజిస్ట్ మమతారెడ్డి నేతృత్వంలో వైద్యుల బృందం వేగంగా స్పందించి అత్యవసర వైద్యం అందించారు. అత్యవసర సీపీఆర్ అనంతరం మెరుగైన వైద్యం కోసం పెద్ది సుదర్శన్ రెడ్డిని గ్రీన్ ఛానల్ ద్వారా హైదరాబాద్‌లోని యశోద దవాఖానకు తరలించారని తెలిసిందే.




అల్పాహార పథకాన్ని ప్రారంభించిన డిప్యూటీ సిఎం భట్టి

## విద్యార్థుల సంక్షేమమే

# మా ప్రభుత్వ లక్ష్యం

ఆకలితో ఏ విద్యార్థి ఉండకూడదు

ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పథకం ప్రారంభిస్తున్నాం

ఖమ్మం,జూలై27 (ప్రజా సీమ )

తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అల్పాహార పథకాన్ని ఖమ్మం జిల్లాలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఏ విద్యార్థి కూడా అర్ధాకలితో పాఠశాలకు వెళ్లకూడదన్న లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్రానికి ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ విద్యార్థుల ఆరోగ్యం, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ఆరోగ్యకరమైన అల్పాహారం అందించాలని ప్రభుత్వం నిర్ణయించిందని భట్టి పేర్కొన్నారు.

...మిగతా 2 లో...

## ప్రజాభివృద్ధి కార్యక్రమాల అమలుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

-వాతావరణ పరిస్థితులను ఎప్పటి కప్పుడు గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలి

-కాకినాడ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

కాకినాడ జిల్లా (?ప్రజా సీమ )




జిల్లాలోని స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా పకడ్బందీ చర్యలు చేపట్టాలని కాకినాడ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ నుండి ఎంపీడిఓలతో సోమవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు అంశాల పురోగతి, వివిధ శాఖల ప్రగతిపై ట్రైనీ కలెక్టర్ ప్రియతో కలసి కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ప్రజలకు స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయాల్లో మెరుగైన సేవలను అందించాలి అన్నారు. స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు కార్యాలయ పరిధిలో 'కౌశలం ప్లాట్ ఫాం ద్వారా రోజు వారీగా రెండు అసెస్ మెంట్ లు నిర్వహించి, నిరుద్యోగులకు తగిన ఉపాధి అవకాశాలు కల్పించాలి అన్నారు. ప్రతి స్వర్ణ గ్రామ స్వర్ణ వార్డు కార్యాలయాల్లో నెలకు కనీసం 5 బంగారు కుటుంబాలను మార్గ దర్శకులకు అనుసంధానం చేయాలన్నారు.? ప్రభుత్వ సేవలందిస్తున్న సమయంలో ప్రజల సంతృప్తి స్థాయిలను నిరంతరం మెరుగు పరచాలి అన్నారు. కార్యాలయాల్లో సిబ్బంది విధిగా అందుబాటులో ఉండాలని, ప్రజలతో ఎంతో మర్యాద పూర్వకంగా ప్రవర్తించాలని స్పష్టం చేశారు. స్వర్ణ గ్రామ వార్డు సిబ్బంది అందరూ వాతావరణ పరిస్థితులను ఎప్పటి కప్పుడు గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏపీ సేవా సర్వీసెస్ ద్వారా రోజువారీ సేవలను మరింత వేగవంతం చేసి పురోగతిని సాధించాలి అన్నారు. తల్లికి వందనం క్షేత్రస్థాయి పరిశీలన (ఫీల్డ్ వెరిఫి కేషన్) పకడ్బందీగా నిర్వహించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ లబ్ధి చేకూర్చా లన్నారు. మదర్ ఇన్-యాక్టివ్ ఎన్‌పిసిఐ పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అక్షరఆంధ్రకి సంబంధించి లెర్నర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరిత గతిన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. 45 వేల మందిచి న్నారులకు సంబంధించి ఆధార్ నమోదు ప్రక్రియను అందుబాటులో ఉన్న ఆధార్ కిట్ల ద్వారా పాఠశాలల్లో వేగంగా పూర్తి చేయాలన్నారు. వాట్సాప్ గవర్నెన్సుపై శిక్షణా కార్యక్రమాలను మరింత వేగ వంతం చేయాలని, సిటిజన్ ఈ-కేవైసీ ప్రక్రియను శత శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. గ్రామీణాభివృద్ధి మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఉపాధి హామీ వీబీజీ రామ్ జీ స్కీమ్ ద్వారా పనులు కోరుకున్న వేతన జీవులు అందరికీ ఉపాధి పనులు కల్పించాలని ఆదేశించారు. మెటీరియల్ కాంపోనెంట్ కింద గ్రావెల్ రోడ్ల నిర్మా ణానికి తగిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పేర్కొన్నారు.

## మన డబ్బులు – మన లెక్కలు”

కాకినాడ జిల్లా (ప్రజా సీమ )



పిఠాపురం నియోజకవర్గంలోని గొల్లప్రోలు, పిఠాపురం పట్టణ మున్సిపాలిటీల పరిధిలో మహిళా సాధికారత సంస్థ (మెప్మా ) ఆధ్వర్యంలో రేపు (మంగళవారం) "మన డబ్బులు -- మన లెక్కలు" కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం పిఠాపురం ఎమ్మెల్యే, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ సారథ్యంలో జరుగుతోంది. ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు, డీసీసీబీ చైర్మన్ శ్రీ తుమ్మల రామస్వామి బాబు, మాజీ ఎమ్మెల్యే శ్రీ పెండెం దొరబాబు, జనసేన నాయకుడు శ్రీ ఓదూరి కిషోర్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. కార్యక్రమం ఉదయం 11:00 గంటలకు గొల్లప్రోలు మున్సిపల్ కార్యాలయం వద్ద, అనంతరం మధ్యాహ్నం 12:00 గంటలకు పిఠాపురం వీజ్బూహీూ కార్యాలయం (పాడా ఆఫీస్) వద్ద నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా పిఠాపురం నియోజకవర్గంలోని జనసేన నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

# పార్లమెంటులో కొనసాగిన ప్రతిష్టంభన...

మొదటిపేజీ తరువాయి

దీనిని ప్రధానమంత్రి కార్యాలయ సహాయ మంత్రి జితేంద్ర సింగ్ సభ ముందుంచారు. ఈ సవరణల ద్వారా నిందితులకు కఠిన శిక్ష విధించడం సహా వేగవంతమైన దర్యాప్తు, నిర్దిష్ట కాలవ్యవధిలో విచారణ పూర్తయ్యేలా నిబంధనలను రూపొందించారు. ఇకపై ప్రతి రాష్ట్రంలో ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసి, రోజువారీ విచారణల తో కేసులను 90 రోజుల్లో పూర్తిచేయాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. ప్రస్తుతం అమల్లో ఉన్న చట్టం ప్రకారం మూడు నుంచి ఐదేళ్ల వరకు జైలు శిక్ష విధిస్తారు. కొత్త బిల్లులో దానిని గరిష్ఠంగా పదేళ్లకు పెంచారు. దీంతో పాటు ఇప్పటివరకు గరిష్ఠంగా రూ.10 లక్షలుగా ఉన్న జరిమానా.. నూతన చట్టంలో రూ.10 కోట్లకు పెరగనుంది. ప్రశ్నపత్రాల లీకేజీ వ్యవహారంపై ఇప్పటివరకు కేంద్ర దర్యాప్తు సంస్థలు విచారణ చేపట్టేవి. కానీ ఇకపై ఇలాంటి అక్రమాలపై స్పెషల్ టాస్క్ ఫోర్స్(ఎస్‌టీఎఫ్) ప్రత్యేక దర్యాప్తు చేపట్టనుంది. ఇప్పటివరకు దర్యాప్తు పూర్తి చేసేందుకు నిర్దిష్ట గడువు ఉండేది కాదు. కొత్త బిల్లు ప్రకారం.. రెండు నెలల్లోనే విచారణ పూర్తిచేయడం తప్పనిసరి కానుంది. పేపర్ లీక్ కేసుల విచారణ కోసం ప్రతి రాష్ట్రంలో ప్రత్యేక ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు కానున్నాయి. రోజువారీ విచారణలో భాగంగా కేసులను మరింత వేగంగా పరిష్కరించనున్నారు. కొత్త బిల్లు ప్రకారం.. కేసు నమోదయ్యాక మూడు నెలల్లో తీర్పును వెలువరించాలి. హైకోర్టులో అప్పీల్ దాఖలు చేసుకునేందుకు 30 రోజుల గడువు నిర్ణయించారు. అప్పీల్‌పై కూడా 90 రోజుల్లోనే తీర్పు ఇవ్వాల్సి ఉంటుంది. పరీక్షల్లో పారదర్శకతను పెంచడం సహా ప్రశ్నపత్రాల లీకేజీలను పూర్తిగా అడ్డుకట్ట వేసేందుకు ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటోందని ప్రధాని నరేంద్ర మోదీ ఇటీవల పలుమార్లు చెప్పారు. నయా టెక్నాలజీ ద్వారా పరీక్షల భద్రతను మరింత పటిష్ఠం చేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు పరీక్షల నిర్వహణలో పారదర్శకత పెంచడం సహా సాంకేతిక సంస్కరణలు, దీర్ఘకాలిక నిర్మాణాత్మక మార్పులపై సిఫార్సులు చేసేందుకు నందన్ నీలేకణి ఆధ్వర్యంలో ఆరుగురు సభ్యులతో ఓ ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటుచేసింది కేంద్రం. దీంతో పాటు కేంద్ర విద్యాశాఖ లోనూ మార్పులు చోటుచేసుకున్నాయి. నూతన విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన ప్రహ్లాద్ జోషి.. పరీక్షల నిర్వహణలో పారదర్శకత, బాధ్యతాయుత వ్యవస్థను బలోపేతం చేస్తామని చెప్పారు.కాగా.. పరీక్షల అక్రమాలపై కేంద్రం ఇప్పటికే పాలనాపరమైన చర్యలు ప్రారంభించింది. జాతీయ పరీక్షల సంస్థ(ఎన్‌టీఏ)లో 47 మంది అధికారులను తొలగించినట్లు సమాచారం. అలాగే పరీక్షల నిర్వహణ విధానంలో మార్పులు, ఔట్‌సోర్సింగ్ వ్యవస్థలో సంస్కరణలు, సాంకేతిక భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నేపథ్యంలో కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ నేడు ఈ బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టారు. విపక్షాల ఆందోళనల నడుమే ఈ బిల్లు సభ ముందుకు వచ్చింది. అనంతరం లోక్‌సభ మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా పడింది. ఈ బిల్లుపై సూచనలను మధ్యాహ్నం ఒంటిగంటల వరకు సమర్పించవచ్చని స్పీకర్ ఓంబిర్లా సభ్యులకు తెలిపారు. అలా సవివర చర్చకు తగిన సమయం ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ బిల్లు ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమైందని, దీనిపై చర్చ నుంచి సభ దృష్టి మళ్లకుండా చూడాలని విపక్షాలకు సూచించారు. మరోవైపు, ఈ బిల్లుపై ప్రతిపక్షాలు విమర్శలు వ్యక్తం చేస్తున్నాయి. ఇదంతా పైపై మెరుగు అని మండిపడ్డాయి. అదే సమయంలో ధర్మేంద్ర ప్రధాన్‌కు పార్లమెంట్‌లో ఘన స్వాగతం పలకడాన్ని తప్పుపట్టాయి. జులై 20న 'చలో సంసద్' పేరిట చేపట్టిన నిరసనల్లో విద్యార్థులపై లాఠీఛార్జి చేయడాన్ని ఖండించాయి. దానిపై ప్రభుత్వం సమాధానం చెప్పాలని విపక్ష నేతలు డిమాండ్ చేశారు. నీట్ సహా పలు పరీక్షల పేపర్‌లు లీక్ కావడంతో దేశవ్యాప్తంగా నిరసనలు వ్యక్తమవుతోన్న సంగతి తెలిసిందే. దాంతో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన పదవికి రాజీనామా చేయాల్సి వచ్చింది. ఈ క్రమంలోనే కేంద్రం తాజా బిల్లును తీసుకొచ్చింది.

# కేంద్రం హామీలు బుట్టదాఖలు..!

మొదటిపేజీ తరువాయి

న్యూఢిల్లీ,జూలై27 (ప్రజా సీమ )

నిరసనకారులపై పోలీసు చర్యలు కొనసాగుతున్నాయని, కేసుల ఉపసంహరణనపై కేంద్రం తమకు ఇచ్చిన మాటను ఉల్లంఘిస్తోందని 'కాక్రోచ్ జనతా పార్టీ' ఆరోపించింది. మళ్లీ దేశవ్యాప్త నిరసనలు ప్రారంభిస్తామని హెచ్చరించింది. కేంద్ర విద్యశాఖ మంత్రిగా ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా తర్వాత సీజేపీ తన నిరసనను విరమించింది. కేంద్రంతో చర్చల సమయంలో విద్యార్థులపై కేసులు ఎత్తివేతపై కేంద్రం అంగీకరించిందని సీజేపీ చెబుతోంది. కేసులు విత్ డ్రా చేయకుపోతే నేటి నుంచి మళ్లీ ఉద్యమిస్తామని హెచ్చరించారు. నిరసనకారులపై నమోదైన అన్ని ఎఫ్ఐఆర్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలని, అదుపులోకి తీసుకున్న విద్యార్థులను విడుదల చేయాలని మరియు వాలంటీర్లపై నిఘా, వేధింపులను ఆపాలని సీజేపీ డిమాండ్ చేసింది. నిరసనకారులపై ఎలాంటి చర్యలు తీసుకోబోమని ప్రభుత్వం ఇచ్చిన హామీని ఉల్లంఘిస్తోదని సీజేపీ ప్రతినిధి అశుతోష్ రాంకా ఎక్స్‌లో ఆరోపించారు. బీహార్, బెంగాల్‌లలో వందలాది విద్యార్థులను అరెస్ట్ చేస్తున్నారని, ఢిల్లీ, ఇతర రాష్ట్రాల్లో వందలాది మందిపై నిఘా ఉంచి వేధిస్తున్నారని, నిరసనకారులకు లాజిస్టిక్స్ సపోర్ట్ అందించిన వాలంటర్లను వేధిస్తున్నారని ఆరోపించారు. ఈ మేరకు కాక్రోచ్ జనతా పార్టీ అధికార ప్రతినిధి సౌరవ్ దాస్ కీలక వ్యాఖ్యలు చేశారు. కేసుల్లో చిక్కుకున్న విద్యార్థుల న్యాయసహాయం కోసం 'సాక్షి' అనే ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్ ప్రారంభించినట్లు సీజేపీ ప్రకటించింది. తమకు ఇచ్చిన హామీని కేంద్రం నిలబెట్టుకోవట్లేదని ఆరోపించారు. పేపర్ లీక్‌కు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా నిరసన చేపట్టిన ఆందోళనకారులపై నమోదైన కేసులు ఉపసంహరించు కుంటామని కేంద్ర మంత్రులు తమకు హామీ ఇచ్చారని పేర్కొన్నారు. అందువల్లే తాము నిరసనలు నిలిపివేశామన్నారు. కానీ, ఇంతవరకూ విద్యార్థులు, ఇతర నిరసనకారులపై పెట్టిన కేసులను ఎత్తివేయలేదని తెలిపారు. అస్సాం, పశ్చిమ బెంగాల్, బిహార్ వంటి రాష్ట్రాల్లో పలువురు ఆందోళనకారులను అరెస్టు చేసినట్లు తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. ఈ కేసుల గురించి న్యాయవాదులను సంప్రదిస్తున్నామని సౌరవ్ పేర్కొన్నారు. తమకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని కేంద్రానికి మరోసారి గుర్తు చేస్తున్నట్లు తెలిపారు. రేపటిలోగా దేశవ్యాప్తంగా ఆందోళన కారులపై నమోదైన అన్ని కేసులు ఉపసంహరించుకోవాలని.. నిర్బంధంలో ఉన్న నిరసనకారులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే తమ తదుపరి కార్యాచరణ ప్రకటిస్తామని అన్నారు. ఈ విషయంలో కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్ తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరారు. నిరసనకారులపై నమోదైన అన్ని ఎఫ్ఐఆర్‌లను తక్షణమే ఉపసంహరించుకోవాలని, మరియు బీజేపీ పాలిత లేదా బీజేపీ ఢిల్లీ పోలీసులు, కేంద్ర దర్యాప్తు సంస్థలు లేదా పోలీసు బలగాలు కొత్త కేసులు నమోదు చేయకూడదని సీజేపీ డిమాండ్ చేశారు. అలా చేయని పక్షంలో మళ్లీ నిరసనలో కూర్చుంటామని కేంద్రానికి అల్టిమేటం జారీ చేసింది. కేసులు ఎత్తేస్తామనే హామీని లిఖితపూర్వకంగా తమకు బుధవారం లోగా ఇవ్వాలని సీజేపీ కోరింది. సోమవారం నాడు సీనియర్ సుప్రీం కోర్టు న్యాయవాది మరియు ఎస్పీ రాజ్యసభ ఎంపీ కపిల్ సిబల్‌తో కలిసి నిర్వహించిన సంయుక్త విలేకరుల సమావేశంలో, సీజేపీ ప్రతినిధి సౌరవ్ దాస్ మాట్లాడుతూ, ప్రభుత్వం తమ డిమాండ్లను అంగీకరించిన తర్వాత జూలై 25న ఆందోళనను విరమించుకున్నామని, అయితే ఆందోళన తగ్గుముఖం పట్టిన కొద్దీ విద్యార్థులను ఒక్కొక్కరిగా లక్ష్యంగా చేసుకుంటారని తాము ముందే ఊహించామని తెలిపారు.

# విద్యార్థుల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం

ఖాళీ కడుపుతో పాఠశాలకు వచ్చే విద్యార్థులు పాఠాలపై ఏకాగ్రత చూపలేకపోతున్నారని, వారి అభ్యాస సామర్థ్యాన్ని పెంచడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని చెప్పారు. సహజ వనరులు ఎంత ముఖ్యమో, మానవ వనరులు కూడా అంతే ముఖ్యమని పేర్కొన్న డిప్యూటీ సీఎం.. మానవ వనరుల అభివృద్ధిపై పెట్టుబడి పెడితేనే రాష్ట్రం, దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 22 లక్షల మంది విద్యార్థులకు ప్రతిరోజూ అల్పాహారం అందించడం చిన్న విషయం కాదని, ఇది దేశంలోనే కాక ప్రపంచ స్థాయిలో కూడా అరుదైన కార్యక్రమమని వ్యాఖ్యానించారు. ఈ పథకాన్ని రాబోయే మూడు నెలల్లో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు విస్తరిస్తామని తెలిపారు. విద్యార్థులకు వారంలో మూడు రోజులు పాలు, మరో మూడు రోజులు రాగి జావ అందించేలా మెనూను రూపొందించామని వెల్లడించారు. పాలన అంటే అధికారం చెలాయించడం కాదని.. ప్రజల జీవితాల్లో సానుకూల మార్పు తీసుకురావడమే నిజమైన పాలన అని భట్టి విక్రమార్క అన్నారు. ఇందిరమ్మ ఇళ్లను లబ్దిదారులకు అందించిన సమయంలో వారి కళ్లలో కనిపించిన ఆనందమే ప్రభుత్వ పనితీరుకు నిజమైన గుర్తింపు అన్నారు. మధిర ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ప్రజా సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే వాటిని పరిష్కరిస్తామని ఇచ్చిన హామీలను ఇప్పుడు అమలు చేస్తున్నామని చెప్పారు. రైతుల ఖాతాల్లో తొమ్మిది రోజుల్లోనే రూ.9 వేల కోట్లు రైతు భరోసా నిధులు జమ చేశామని, మహిళలకు ప్రతి ఏడాది రూ.20 వేల కోట్ల వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని వెల్లడించారు. అలాగే రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద చికిత్స పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచినట్లు గుర్తు చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఉచితాలుగా అభివర్ణించడం సరైంది కాదని.. అలా మాట్లాడేవారు పూర్తి అవగాహన లేకుండా వ్యాఖ్యానిస్తున్నారని భట్టి విమర్శించారు. మధిర ప్రజలు తనను గెలిపించడంతోనే కాంగ్రెస్ పార్టీ తనకు డిప్యూటీ సీఎం బాధ్యతలు అప్పగించిందని వారికి కృతజ్ఞతలు తెలిపారు. అల్పాహార పథకం కేవలం మధిర నియోజకవర్గానికే పరిమితం కాదని, తెలంగాణలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో దశలవారీగా అమలు చేయనున్నట్లు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

# సింగరేణిని భ్రష్టు పట్టించిన కెసిఆర్

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వింత ప్రవర్తన, మొండి వైఖరి వల్లే సింగరేణి సంస్థ తీవ్రంగా నష్టపోయిందని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 2014లో సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా బొగ్గు గనులను పారదర్శకంగా వేలం పాట ద్వారా కేటాయించాలని ఆదేశించినప్పటికీ, గత బీఆర్ఎస్ ప్రభుత్వం వేలం పాటల్లో పాల్గొనకుండా నిర్లక్ష్యం వహించిందన్నారు. నూతన బొగ్గు బ్లాకులు లభించక, ఆదాయ మార్గాలు మూసుకుపోయి సింగరేణి వెనుకబడిపోవడానికి కేసీఆర్ ద్రోహమే కారణమని ఆయన ఆరోపించారు. సంస్థను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకున్నారని, గతంలో కేంద్రం ఇచ్చే రూ. 525 కోట్ల నిధులను సక్రమంగా వినియోగించుకోలేకపోయారని విమర్శించారు. 2015లోనే ఒడిశాలోని నైని కోల్ బ్లాక్‌ను కేంద్ర ప్రభుత్వం సింగరేణికి కేటాయించినప్పటికీ, నాటి కేసీఆర్ ప్రభుత్వం ఒడిశా ముఖ్యమంత్రితో కనీసం మాట్లాడలేదని కిషన్ రెడ్డి గుర్తుచేశారు. అయితే, ఇటీవల ఒడిశాలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తాము చొరవ తీసుకుని నైని కోల్ బ్లాక్‌కు సంబంధించి అవసరమైన అన్ని అనుమతులను ఇప్పించినట్లు వెల్లడించారు. అలాగే తాడిచర్ల-2 బ్లాక్‌ను కూడా కేంద్రం సింగరేణికి కేటాయించిందని, మణుగూరులోని ఒక బ్లాక్‌ను వేలంలో ఉంచామని తెలిపారు.అయితే ఈ వేలంలో సింగరేణికి పోటీగా తెలంగాణ జెన్కో పాల్గొనడంపై ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు. జెన్కో టెండర్ నుంచి తప్పుకుని, ఆ బ్లాకులు సింగరేణికి దక్కేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయమై సీఎంకు లేఖ రాయనున్నట్లు వెల్లడించారు. ఈ మూడు కొత్త బ్లాకులు సింగరేణికి దక్కితే సుమారు 6,500 మందికి ఉద్యోగావకాశాలు రావడంతో పాటు, 830 మిలియన్ మెట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తి జరిగి, దాదాపు రూ. 1.95 లక్షల కోట్ల టర్నోవర్‌తో సంస్థకు, రాష్ట్ర ప్రభుత్వానికి భారీగా ఆదాయం చేకూరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పబ్లిక్ పరీక్షల చట్టం గురించి మాట్లాడుతూ.. 2024లోనే ఎలాంటి డిమాండ్లు, నిరసనలు లేకపోయినా ముందస్తు జాగ్రత్తగా ఈ యాంటీ-పేపర్ లీక్ బిల్లును తీసుకొచ్చామని తెలిపారు. భవిష్యత్తులో ఎవరైనా పేపర్ లీకేజీలకు పాల్పడాలంటే



భయపడేలా, గుండెలాగిపోయే స్థాయిలో అత్యంత కఠినమైన నిబంధనలతో ఈ చట్టాన్ని రూపొందించామని చెప్పారు. విద్యా వ్యవస్థలో మార్పుల కోసం ప్రతిపక్ష కాంగ్రెస్ కూడా స్వాగతిస్తుందని భావిస్తే, వారు చట్టాన్ని అడ్డుకునే ప్రయత్నం చేయడం విచారకరమన్నారు. ఫలితాలు వచ్చిన వేళ నిరాశతో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, వారిలో ధైర్యాన్ని నింపాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. చివరగా, ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగిన దాడి ఘటన తీవ్ర బాధాకరమని, దీనిపై ప్రస్తుతం సుప్రీంకోర్టు విచారణ జరుపుతోందని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

## శాంతియుత నిరసనలు తెలిపే

# హక్కు ఉంది..!

మొదటిపేజీ తరువాయి

జూలై 20న 'సంసద్ చలో' కార్యక్రమంలో భాగంగా నీట్ పేపర్ లీక్ కేసుపై న్యాయం కోరుతూ విద్యార్థులు నిర్వహించిన నిరసన సందర్భంగా పోలీసులు లాఠీచార్జ్ చేయడంతో పాటు టియర్ గ్యాస్ ప్రయోగించారు. ఈ ఘటనపై స్వతంత్ర విచారణ జరపాలని కోరుతూ పలువురు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్లపై విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు రాజ్యాంగబద్ధ హక్కులపై కీలక వ్యాఖ్యలు చేసింది. విచారణ సందర్భంగా చీఫ్ జస్టిస్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును పౌరులకు కల్పించిందని పేర్కొంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో తమ అభిప్రాయాలను శాంతియుతంగా వ్యక్తం చేసే స్వేచ్ఛ ప్రతి పౌరుడికి ఉందని స్పష్టం చేసింది. అలాగే, కేవలం నిరసన జరుగుతోందనే కారణంతోనే లాఠీచార్జ్ లేదా బలప్రయోగాన్ని సమర్థించలేమని కోర్టు వ్యాఖ్యానించింది. విద్యార్థులపై జరిగిన లాఠీచార్జ్, టియర్ గ్యాస్ ప్రయోగంపై స్వతంత్ర విచారణ జరపాలని పిటిషనర్లు కోరారు. ఈ ఘటనలో పోలీసులు అనుసరించిన విధానంపై ప్రశ్నలు లేవనెత్తుతూ బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజాస్వామ్య దేశంలో శాంతియుత నిరసనలు ప్రజల ప్రాథమిక హక్కుల్లో భాగమని న్యాయ నిపుణులు పేర్కొంటున్నారు. ప్రజలు తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లేందుకు నిరసనలు ఒక ప్రజాస్వామ్య మార్గమని, అలాంటి సందర్భాల్లో చట్టాన్ని అమలు చేసే సంస్థలు కూడా రాజ్యాంగబద్ధ హక్కులను గౌరవిస్తూ వ్యవహరించాలని అభిప్రాయపడుతున్నారు. సుప్రీంకోర్టు తాజా వ్యాఖ్యలు నిరసన హక్కు, పోలీసుల చర్యల పరిమితులపై మరోసారి దేశవ్యాప్తంగా చర్చకు దారితీశాయి.

# విద్యార్థులకు క్షమాపణలు చెప్పాల్సిందే

మొదటిపేజీ తరువాయి

ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెడుతూ కేంద్ర ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోదీపై రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలు గుప్పించారు. ఇందుకు క్షమాపణలు చెప్పాల్సిందేనని డిమాండ్ చేశారు. బిహార్‌లో నిరసన తెలుపుతున్న విద్యార్థులపై ఏకే-47తో కాల్పులు జరిపారని, వందలాది మంది విద్యార్థులను అరెస్టు చేసి వారిపై ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారనే వార్తలు వస్తున్నాయని రాహుల్ గాంధీ అన్నారు. విద్యార్థులపై ఎలాంటి ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయబోమని, వారిని విడుదల చేస్తామని ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన హామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. హామీకి విరుద్ధంగా వారిపై క్రూరమైన దాడులు జరుగుతున్నాయని మండిపడ్డారు. ఢిల్లీలో విద్యార్థులపై పె÷-లలెట్ గన్‌లు ప్రయోగించారని, బిహార్‌లో ఏకే-47తో కాల్పులు జరిగాయని రాహుల్ ఆరోపించారు. ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్, బిహార్, ఢిల్లీ.. రాష్ట్రం ఏదైనా విద్యార్థుల గొంతు నొక్కివేయాలనే ధోరణిళి కనిపిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం నిజాయతీ లేనిదని తాను గతంలోనే చెప్పానని, నిజమైన సంస్కరణలు తీసుకురావడం ఈ ప్రభుత్వానికి సాధ్యం కాదని రాహుల్ విమర్శించారు. ఇచ్చిన హామీల నుంచి వెనక్కి తగ్గడంతో పాటు, విద్యార్థుల గొంతు అణచివేసేందుకు అన్ని మార్గాలను ఉపయోగిస్తోందని చెప్పుకొచ్చారు. దేశంలోని విద్యార్థులందరికీ ప్రధాని మోదీ బహిరంగంగా క్షమాపణ చెప్పాలన్నారు. విద్యార్థులపై కేసులు పెట్టడం కాకుండా, వారిపై దాడులకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ఈ సందర్భంగా రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. కాగా, జులై 25న బిహార్ బంద్ సందర్భంగా సివాన్ జిల్లాలో పోలీసులు ఏకే-47తో కాల్పులు జరిపినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఓ పోలీసు అధికారిని ఉన్నతాధికారులు సస్పెండ్ చేశారు.

# పీహెచ్‌సీల పనితీరుకు 'ఆరోగ్య ఫలితాలే' ప్రామాణికం

మొదటిపేజీ తరువాయి

'సంజీవని', 'మాతృత్వ', 'క్షేమ' కార్యక్రమాలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనితీరును అనుసంధానిస్తూ... గ్రామస్థాయి వైద్య వ్యవస్థను మరింత జవాబుదారీగా, ఫలితాల ఆధారితంగా, ప్రజలకు చేరువగా తీర్చిదిద్దడమే ఈ కొత్త ర్యాంకింగ్ విధానం ప్రధాన లక్ష్యమని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ప్రస్తుతం 5 అంశాల ఆధారంగానే వైద్యారోగ్య శాఖ ర్యాంకులను ప్రకటిస్తోంది. ఓపీ విధానంలో రోగుల సంఖ్య, ఆసుపత్రిలో చేరినవారు, ల్యాబ్ పరీక్షలు, ప్రసవాలు, గర్భనిరోధక సాధనాల వాడకం వంటి ఐదు అంశాల ఆధారంగానే పీహెచ్‌సీల పనితీరును అంచనా వేసేవారు. ఈ విధానంలో సేవల సంఖ్య మాత్రమే తెలుస్తోందని... వ్యాధుల నివారణలో సాధించిన పురోగతి, మాతా శిశు ఆరోగ్య ఫలితాలు, దీర్ఘకాలిక వ్యాధుల నియంత్రణ, రోగులకు నిరంతర చికిత్స వంటి కీలక అంశాలు ప్రతిబింబించడం లేదని అధికారుల పునస్సమీక్షలో తేలింది. ఈ విధానం అమలు, ఫలితాలపై రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ జారీ చేసిన ఆదేశాల మేరకు అధికారులు పునస్సమీక్ష జరిపారు. సేవలు మెరుగుపడాలంటే 21 కొలమానాల ఆధారంగా ర్యాంకులను ప్రకటించాల్సిన అవసరం ఉందని మంత్రికి నివేదించారు. వీటికి మంత్రి ఆమోదం తెలుపుతూ... గ్రామీణులకు వైద్య సేవలు అందించడంలో కీలకంగా ఉండే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పనితీరు ఈ కొత్త ర్యాంకింగ్ విధానంతో మరింత మెరుగుపడుతుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. కేవలం సేవల సంఖ్యనే కాకుండా, వాటివల్ల ప్రజలకు కలిగిన ఆరోగ్య ప్రయోజనాలకు గుర్తింపునిస్తూ కొత్త ర్యాంకింగ్ విధానాన్ని రూపొందించారు.సదరు పీహెచ్సీ ల పరిధిలో నమోదయ్యే టీనేజ్ గర్భధారణలు, హైరిస్క్ గర్భిణుల నమోదు, గర్భధారణ కాలంలో అందించే వైద్య సేవలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలు, సిజేరియన్ ప్రసవాల శాతం, మొత్తం సంతానోత్పత్తి రేటు, మాతృ మరణాల నియంత్రణను పరిగణనలోకి తీసుకోనున్నారు. కొత్త ర్యాంకింగ్‌లో ఇవి అత్యంత కీలకం కానున్నాయి. శిశు మరణాలు, తక్కువ బరువుతో జన్మించిన పిల్లలు, ఏడాదిలోపు శిశువులకు పూర్తిస్థాయిలో టీకాలు, పిల్లల్లో పుట్టుకతో వచ్చే లోపాలు, పోషకాహార లోపాలు, వ్యాధులు, ఎదుగుదలలో ఆలస్యాన్ని గుర్తించే పరీక్షలను కొత్త విధానంలో చేర్చారు. ఆరోగ్య సమస్యలున్న పిల్లలను గుర్తించి ఉన్నత వైద్య కేంద్రాలకు పంపించడంతోనే అధికారుల బాధ్యత ముగియదు. వైద్యాధికారి సూచించిన పిల్లలకు వాస్తవంగా చికిత్స అందిందా? లేదా? అన్న అంశాన్నీ పరిశీలిస్తారు. దీనివల్ల పరీక్షల దశ నుంచి చికిత్స పూర్తయ్యే వరకు ప్రతి దశలోనూ పిల్లల ఆరోగ్యాన్ని పర్యవేక్షించేందుకు వీలవుతుంది.మధుమేహం, అసంక్రమిత వ్యాధుల నియంత్రణకు కొత్త విధానంలో ప్రాధాన్యం ఇచ్చారు. అర్హులైన ప్రజల్లో రక్తపోటు మధుమేహం (ఆతిజీఎవబివబ), సాధారణ క్యాన్సర్ల పరీక్షలు ఎంతవరకు పూర్తయ్యాయి? వ్యాధి నిర్ధారణ అయిన వారికి క్రమం తప్పకుండా మందులు అందుతున్నాయా? వైద్య పరీక్షలు జరుగుతున్నాయా? అనే అంశాలను మదింపు చేస్తారు. క్యాన్సర్ అనుమానితులను గుర్తించి సకాలంలో ఉన్నత వైద్య కేంద్రాలకు పంపించడాన్ని కూడా పనితీరు సూచికగా చేర్చారు. దీంతో వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స అందించే అవకాశాలు పెరగనున్నాయి.పీహెచ్‌సీల్లో వైద్య సేవలు పొందిన ప్రజలు ఐవీఆర్ఎస్ (ఖీఉా) ద్వారా తెలియజేసే అభిప్రాయాన్ని కూడా ర్యాంకింగ్‌లో భాగం చేశారు. వైద్యులు, సిబ్బంది ప్రవర్తన, ఆసుపత్రి పరిశుభ్రత, వేచి ఉండే సమయం, మందుల లభ్యత, రోగులకు ఇచ్చే గౌరవం వంటి అంశాలు ర్యాంకింగ్‌ను నిర్ణయించడంలో కీలకం కానున్నాయి. మొత్తం 21 కీలక పనితీరు సూచికల్లో ఒక్కో అంశానికి గరిష్ఠంగా ఒక పాయింట్ కేటాయిస్తారు. సాధించిన మొత్తం స్కోరును శాతంగా మారుస్తారు. లక్ష్యాన్ని ఎక్కువగా సాధించాల్సిన అంశాల్లో మెరుగైన ఫలితాలకు అధిక స్కోరు ఇస్తారు. మాతృ మరణాలు, శిశు మరణాలు, టీనేజ్ గర్భధారణలు, సిజేరియన్ ప్రసవాల వంటివి తక్కువగా నమోదైన కేంద్రాలకు మెరుగైన స్కోరు లభిస్తుంది. 'ఏ ' గ్రేడ్: 80% నుంచి 100% 'బి గ్రేడ్: 70% నుంచి 80% లోపు 'సీ' గ్రేడ్: 60% నుంచి 70% లోపు 'డి' గ్రేడ్: 60% కంటే తక్కువ "నెలనెలా ర్యాంకులు ప్రకటించడం ద్వారా వెనుకబడిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను వెంటనే గుర్తించి లోపాలను సరిదిద్దుతాం.

# కొత్త పల్లె లో సామాజిక శంఖారావం అధ్యయన యాత్ర

**ప్రొద్దుటూరు జూలై 27 ప్రజా సీమ:**

మండలం లోని కొత్తపల్లి లో సోమవారం సామాజిక శంఖారావం అధ్యయన యాత్ర నిర్వహించారు. వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు, పాలాజీ శేఖర్ కార్యదర్శి గుర్రం డేవిడ్ రాజ్, ఐద్వా జిల్లా కార్యదర్శి ముంతాజ్ లు కొత్తపల్లె సచివాలయం వద్ద ప్రజలను సమీకరించి నిరసన వ్యక్తం చేసి అనంతరం పంచాయతీ కార్యదర్శి హేమంత్ కుమార్ రెడ్డికి సమస్యలతో కూడిన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ పొద్దుటూరు మండలంలోని కొత్తపల్లి గ్రామపంచాయతీ లో అమృత నగర్ కాలనీ ఏర్పడినప్పటి నుంచి ఇప్పటివరకు ప్రభుత్వాలు మారుతున్నాయి. రాజకీయ నాయకులు మారుతున్నారు కానీ ప్రజల కష్టాలు మాత్రం అలాగనే ఉన్నాయి. అమృత నగర్ లో సైడ్ కాలువలు, వీధిలైట్లు, సరైనా రోడ్లు లేక ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు. డ్రైనేజీ కాలువలు మురికి నీరు రోడ్లమీద ఇళ్ల మధ్య వుండి ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. అలగే విష సర్పాలు ప్రజల మధ్య తిరుగుతున్నాయి సరైన రోడ్లు, డ్రైనేజీ, వీధి లైట్లు లేకపోవడం వల్లనే ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. సరైన తాగునీరు ప్రజలకు ఏర్పాటు చేయాలి. అలాగే అల్లరి మూకలు అమృత నగర్ చుట్టుపక్కల ఉంటున్నారు వారిని కట్టడి చేయాలి. అని అన్నారు. కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రజా సమస్యల తీర్చాలని ప్రజల తరఫున డిమాండ్ చేస్తున్నాము. లేని పక్షంలో ప్రభుత్వం మీద పెద్ద ఎత్తున ప్రజల సమస్యలు తీర్చే అంతవరకు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల సహాయ కార్యదర్శి నోవా, సుమన్, గురమ్మ, లక్ష్మి ,సుజాత, అయేషా, తదితరులు పాల్గొన్నారు.




# పెనగలూరు మండలంలో 6.5 కిలోల గంజాయి స్వాధీనం

## ముగ్గురు అరెస్ట్,
## మాదకద్రవ్యాల నిర్మూలనకు పోలీసుల కట్టుదిట్టమైన చర్యలు

**పెనగలూరు,ప్రజా సీమ**

యువత భవిష్యత్తును రక్షించడం, కుటుంబాలను మాదకద్రవ్యాల దుష్ప్రభావాల నుండి కాపాడడం మరియు ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణం కోసం తిరుపతి జిల్లా పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తోందనీ, జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ఆదేశాల మేరకు, అదనపు ఎస్పీ ఆర్ల శ్రీనివాసులు ఆధ్వర్యంలో మరియు రేణిగుంట డీఎస్పీ వై. శ్రీనివాసరావు పర్యవేక్షణలో రేణిగుంట సబ్–డివిజన్ వ్యాప్తంగా గంజాయి మరియు ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా, నిల్వలు మరియు విక్రయాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందనీ, క్రమంలో, పెనగలూరు మండల పరిధిలోని బెస్తపల్లి గ్రామ సమీపంలో విశ్వసనీయ సమాచారం ఆధారంగా నిర్వహించిన ప్రత్యేక తనిఖీలలో గంజాయి అక్రమ రవాణా మరియు విక్రయాలకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులను కోడూరు రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు, పెనగలూరు ఎస్ఐ అరుణ్ కుమార్ రెడ్డి మరియు పోలీసు సిబ్బంది అరెస్ట్ చేశారు. ఈ ఆపరేషన్‌లో నిందితుల వద్ద నుండి 6.5 కిలోల గంజాయి, ఒక టాటా సుమో వాహనం మరియు మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.

**అరెస్ట్ చేయబడిన నిందితులు**

1. కంచర్ల సుబ్బారెడ్డి (71), చక్రంపేట గ్రామం, పెనగలూరు మండలం.
2. తోడేటి శేఖర్ ఏ బుజ్జి (50), బోయినపల్లి గ్రామం, రాజంపేట మండలం.
3. వడివేలు శీలంబర్సన్ ఏ అజయ్ (37), సెనగతకులం, వడమధురై పోస్ట్, తిరువళ్లూరు జిల్లా, తమిళనాడు.

**పరారీలో ఉన్న నిందితుడు**

– సుబ్బారాయుడు, నల్లతిమ్మయ్యగారిపల్లి, నందలూరు మండలం.

ప్రాథమిక విచారణలో నిందితులు గంజాయిని సేకరించి పరిసర గ్రామాలు మరియు ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్లు వెల్లడైంది. విచారణలో భాగంగా గంజాయి సరఫరా వ్యవస్థకు సంబంధించిన మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చాయి. ఈ అక్రమ వ్యాపారం వెనుక ఉన్న వ్యక్తులు, సరఫరా మార్గాలు మరియు సంబంధిత నెట్‌వర్క్‌ను పూర్తిగా వెలికితీసేందుకు పోలీసులు లోతైన దర్యాప్తు కొనసాగిస్తున్నారు. పరారీలో ఉన్న నిందితుడిని త్వరలోనే అరెస్ట్ చేసేందుకు ప్రత్యేక బృందాలు చర్యలు చేపట్టాయి.

ఈ సందర్భంగా జిల్లా పోలీసులు మాట్లాడుతూ, మాదకద్రవ్యాలు వ్యక్తుల ఆరోగ్యాన్నే కాకుండా కుటుంబాల ప్రశాంతతను, యువత భవిష్యత్తును మరియు సమాజ భద్రతను కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తాయని పేర్కొన్నారు. మాదకద్రవ్యాల వ్యసనం కారణంగా అనేక కుటుంబాలు ఆర్థిక, సామాజిక మరియు మానసిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న నేపథ్యంలో, ఈ సమస్యను అరికట్టడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని తెలిపారు.

తల్లిదండ్రులు తమ పిల్లల స్నేహితులు, అలవాట్లు మరియు రోజువారీ కార్యకలాపాలపై శ్రద్ధ వహించాలని, ఉపాధ్యాయులు మరియు సమాజ పెద్దలు యువతలో అవగాహన కల్పించాలని సూచించారు. యువత తమ లక్ష్యాలు, విద్య, ఉపాధి మరియు వ్యక్తిత్వ వికాసంపై దృష్టి సారించి మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని కోరారు.

మాదకద్రవ్య రహిత సమాజ నిర్మాణంలో ప్రజల భాగస్వామ్యం అత్యంత కీలకం. గంజాయి లేదా ఇతర మాదకద్రవ్యాల అక్రమ రవాణా, నిల్వ లేదా విక్రయాలకు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచబడతాయని హామీ ఇచ్చారు.



# అభివృద్ధి పనుల మీద దృష్టి పెట్టండి

## ప్రత్యేక అధికారి, జాయింట్ కలెక్టర్ నిధి మీనాన్

**ప్రొద్దుటూరు జూలై 27 ప్రజా సీమ:**

పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనుల మీద ద్రుష్టి పెట్టి పారిశుధ్యం, త్రాగునీటి సమస్యలపై శ్రద్ధ పెడితే ప్రజల మన్ననలు పొందచ్చని జిల్లా కలెక్టర్ మరియు ప్రొద్దుటూరు ప్రత్యేక అధికారి నిధి మీనన్ మున్సిపల్ కమీషనర్ తూతిక శ్రీనివాస విశ్వనాధ్ కు సూచించారు. నూతనంగా భాద్యతలు స్వీకరించిన తర్వాత ప్రొద్దుటూరు ప్రత్యేక అధికారిని మర్యాదపూర్వకంగా కలవడానికి కడప వెళ్లిన కమీషనర్ శ్రీనివాస విశ్వనాధ్ కు పలు సూచనలు చేశారు. అధికారులను, సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ ప్రొద్దుటూరు మున్సిపాలిటీ పెండింగ్ పనులన్నీ పూర్తి చేయాలని సూచించారు. కమీషనర్ తో పాటు రెవిన్యూ ఇన్స్పెక్టర్ రమేష్ ఉన్నారు.



# జనసేన కమిటీలపై ఉత్కంఠ.. పవన్ కళ్యాణ్ పర్యవేక్షణలోనే కసరత్తు?

**కాకినాడ జిల్లా ,(ప్రజా సీమ )**

జనసేన పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేసే దిశగా కీలక కసరత్తు జరుగుతోందనే చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ కమిటీల ఏర్పాటు ప్రక్రియపై పార్టీ అధిష్ఠానం దృష్టి సారించినట్లు సమాచారం. పార్టీకి గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు బలమైన నిర్మాణాన్ని రూపొందించే లక్ష్యంతో పలు దశల్లో కమిటీలను ఏర్పాటు చేసే అవకాశాలు ఉన్నాయని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. క్షేత్రస్థాయి నాయకుల పనితీరు, ప్రజల్లో వారి ఆదరణ, పార్టీ కార్యక్రమాల్లో చురుకుదనం వంటి అంశాలను పరిశీలించి ఎంపికలు చేపట్టే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ ప్రక్రియలో పార్టీ అధ్యక్షుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ స్వయంగా ఎప్పటికప్పుడు సమాచారాన్ని సేకరిస్తూ, కీలక నిర్ణయాలపై పర్యవేక్షణ చేస్తున్నారని పార్టీ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. జిల్లా, నియోజకవర్గ స్థాయిల నుంచి అందుతున్న నివేదికలు, ఫీడ్‌బ్యాక్ ఆధారంగా కమిటీల ఖరారుకు తుది రూపం ఇవ్వనున్నట్లు సమాచారం. కమిటీల ఏర్పాటు ద్వారా పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయడం, భవిష్యత్ ఎన్నికలు మరియు ప్రజా సమస్యలపై సమర్థవంతంగా పనిచేసే సంస్థాగత వ్యవస్థను రూపొందించడమే జనసేన లక్ష్యంగా చెబుతున్నారు. అయితే, కమిటీల నియామకానికి సంబంధించిన అధికారిక షెడ్యూల్ లేదా ముహూర్తాన్ని పార్టీ ఇప్పటివరకు ప్రకటించలేదు. అధికారిక ప్రకటన వెలువడిన తర్వాతే పూర్తి



వివరాలు స్పష్టమయ్యే అవకాశం ఉంది.

# దేశ అభివృద్ధికి ఏపీజే అబ్దుల్ కలాం సేవలు

## - కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్.కే బాషా,డాక్టర్ అప్సర్ షరీఫ్ ప్రశంసలు
## - మదనపల్లెలో ఘనంగా మిస్సైల్ మ్యాన్ వర్ధంతి

**మదనపల్లె (ప్రజా సీమ) :**

మదనపల్లె పట్టణంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎస్.కే.బాషా ఆధ్వర్యంలో డాక్టర్ అప్సర్ షరీఫ్ తో కలసి భారత మాజీ రాష్ట్రపతి,మిస్సైల్ మ్యాన్డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతి కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.సోమవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు,డాక్టర్ ఎస్.కే. బాషా,డాక్టర్ అప్సర్ షరీఫ్ లు డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరుపుకొని కలాం చిత్ర పటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించి ఆయన దేశానికి అందించిన విశిష్ట సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం భారత దేశానికి గర్వ కారణమని,శాస్త్రవేత్తగా,రాష్ట్రపతిగా దేశ అభివృద్ధికి విశేష సేవలు అందించారని కొనియాడారు.(కలలు కనండి వాటిని సహాకారం చేసుకోండి) యువత పెద్ద కలలు కనాలని,కృషి,క్రమ శిక్షణ,నిజాయితీతో లక్ష్యాలను సాధించాలని ఆయన ఇచ్చిన సందేశం నేటికీ ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని



సూచించారు.కులమతా లకు అతీతంగా దేశ సేవే పరమావధిగా భావించిన మహనీయుడు కలాం అని,ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో ె ఎ ట ా ట ల ని పిలుపునిచ్చారు. విద్య,విజ్ఞానం,దేశభక్తి విలువలను యువతలో పెంపొందించడమే డాక్టర్ కలాంకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురుని కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి సాధారంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైనార్టీ ప్రతినిధులు ముజీబ్,సాహెబ్ పీర్,వసీం,షేక్ షబీమ్,హజ్మత్ ఖాన్,అక్బర్,అమీర్ సాబ్,జరీనా,సాదిక్ ఉన్నిసాలు పాల్గొన్నారు.

# జూలై 31 లోపు త్రైమాసిక వాహన పన్నులు చెల్లించండి

## - జరిమానాల నుండి వాహనదారులు మినహాయింపు పొందాలి
## - జిల్లా రవాణా అధికారి డి.అశోక ప్రతాపరావు వెల్లడి

**మదనపల్లె (ప్రజా సీమ) :**

అన్నమయ్య జిల్లా పరిధిలోని అన్ని రవాణా వాహనాల యజమానులు తమ వాహనాలకు సంబంధించిన 2026 సెప్టెంబర్ 30తో ముగిసే త్రైమాసిక పన్నును జూలై 31,2026లోపు తప్పనిసరిగా చెల్లించాలని జిల్లా రవాణా శాఖ అధికారి డి.అశోక ప్రతాపరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.జూలై 31లోపు పన్ను చెల్లిస్తే ఎలాంటి జరిమానా విధించబడదని ఆయన స్పష్టం చేశారు.వాహన యజమానులు ఇంటి నుంచే ఆన్‌లైన్‌లో సులభంగా త్రైమాసిక పన్ను చెల్లించవచ్చని తెలిపారు.పన్నును పరివాహన్ సేవా పోర్టల్‌లో ఆన్‌లైన్‌లో చెల్లించాలని పేర్కొన్నారు.గడువు దాటిన తర్వాత వాహనం పన్ను చెల్లించకుండా రోడ్డుపై తనిఖీల్లో పట్టుబడితే పన్నుతోపాటు భారీ జరిమానా విధించబడుతుంది.ఆగస్టు నెలలో పట్టుబడితే పన్నుపై 100 శాతం జరిమానా,సెప్టెంబర్ నెలలో పట్టుబడితే పన్నుపై 200 శాతం జరిమానా,అందువల్ల వాహన యజమానులు చివరి తేదీ వరకు వేచి ఉండకుండా జూలై 31లోపు త్రైమాసిక వాహన పన్ను చెల్లించి,అనవసరమైన జరిమానాలు మరియు ఇబ్బందులను నివారించుకోవాలని జిల్లా రవాణా శాఖ అధికారి ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.



# ఆహార భద్రత విషయంలో హోటళ్లను తప్పక తనిఖీ చేయాలి





ఆహార భద్రత విషయంలో హోటళ్లను తప్పక తనిఖీ చేయాలి

**ప్రొద్దుటూరు జూలై 27 ప్రజా సీమ:**

పట్టణంలోని లోకాసమస్త హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ ఇంటర్నేషనల్ లిబరేషన్ స్వచ్ఛంద సంస్థ ఫౌండర్, నేషనల్ చైర్మన్ జి.పి.నరసింహులు ఆదేశాల మేరకు రాష్ట్ర చైర్మన్ జె.శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఆహార భద్రత విషయంలో హోటళ్లని తప్పక తనిఖీ చేయాలని సోమవారం మునిసిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ విశ్వనాధ్ తో లోకాసమస్త హ్యూమన్ రైట్స్ సభ్యులు మాట్లాడుతూ పట్టణంలో రోజు రోజుకు హోటళ్లు,బేకరీలు,ఫుడ్ స్టాల్స్ సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో కొన్ని చోట్ల పరిశుభ్రత లోపాలు కనిపిస్తున్నాయని, పదార్థాలు, నాణ్యత లేని నూనెలు వినియోగిస్తున్నారని, అన్ని హోటళ్లలో శుభ్రతతో పాటు ఆహారశు భ్రతను కూడా పరిశీలించి, ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని తగిన చర్యలు తీసుకోవాలని తెలియజేశారు. హోటల్లలో ఇలాంటి పరిస్థితుల కారణంగా ప్రజాఆరోగ్యానికి ప్రమాదకరంగా మారే అవకాశం ఉందని, ముఖ్యంగా వర్షాకాలం లో అపరిశుభ్రత కారణంగా ఫుడ్ పాయిజన్,వాంతులు,విరేచనాలు వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇందుకు ఉదాహరణగా పట్టణంలో రామేశ్వరం రోడ్డు లోని గణేష్ హోటల్ లో చట్నీలో బల్లి ఉండటం గమనించకుండా తినిన ఒక కస్టమర్ ఆస్పత్రి పాలవడం గా చెప్పవచ్చు అని తెలిపారు. కావున పట్టణంలోని అన్ని హోటళ్లు ,,రెస్టారెంట్లు,ఫుడ్ స్టాల్స్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలి అని,ఆహార నాణ్యత పరీక్ష నిర్వహించి వినియోగిస్తున్న ముడి పదార్థాలు,నూనె,నీరు శుభ్రతను పరిశీలించాలి అని,ఫుడ్ లైసెన్స్,వంట చేసేవారి వైద్య సర్టిఫికెట్లు పరిశీలించి అలా లేని వారి పైన తగు చర్యలు తీసుకోవాలని,హోటల్ నిర్వాహకులకు ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆధ్వర్యంలో పరిశు భ్రతపై అవగాహన కల్పించాలి అని,నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు,నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి అని తెలిపారు సవివరంగా మున్సిపల్ కమిషనర్ కు వివరించడం జరిగింది. మున్సిపల్ కమిషనర్ విశ్వనాధ్ స్పందిస్తూ వీలైనంత త్వరలో ఫుడ్ సేఫ్టీ అధికారులకు సమాచారం అందించి మున్సిపాలిటీ అధికారులతో కలిసి ప్రొద్దుటూరులోని అన్ని హోటళ్లను పరిశిలించి, ఆహారభద్రత విషయంలో జాగ్రత్త తీసుకోని వారిపైన తగు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని,ఆహార భద్రత పై అవగాహన కల్పిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లోకాసమస్త హ్యూమన్ రైట్స్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మహిళా విభాగ లీగల్ అడ్వైజర్ సి.వి.జయలక్ష్మి, రాయలసీమ జనరల్ సెక్రెటరీ వెంకట్ యాదవ్, జిల్లా వైస్ చైర్మన్ ఎన్ సుధీర్ కుమార్, జనరల్ సెక్రెటరీ పి.సత్యనారాయణ, జిల్లా మరియు నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు ఎం.వెంకట నరసింహ కుమార్, వై.ఎల్లయ్య, పి.నరసింహ,రఫీ,ముల్ల అస్మద్, మహేష్ కుమార్,గౌస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసీమ

# దేశ అణుశక్తిని ప్రపంచానికి చాటిన ఏపీజే అబ్దుల్ కలాం

## - బి.టి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉపాధ్యక్షులు శ్రీదేవి ప్రశంసలు

**మదనపల్లె (ప్రజా సీమ) :**

పట్టణంలోని చారిత్రాత్మక బెసెంట్ దివ్యజ్ఞాన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం భారత మాజీ రాష్ట్రపతి,ప్రఖ్యాత శాస్త్రవేత్త ఏపీజే అబ్దుల్ కలాం వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి కళాశాల ఉపాధ్యక్షులు డాక్టర్ గన్నవరం శ్రీదేవి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆమె విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఏపీజే అబ్దుల్ కలాం నిరుపేద కుటుంబంలో పుట్టి ఎలా ఎదిగి పైకివచ్చారో వివరించి చెప్పారు.మిస్సైల్ మ్యాన్ గా ప్రసిద్ధిగాంచారని కొనియాడారు.విద్యార్థులు కలాం జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని తమ భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశం లో అధ్యాపక సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మలిగి రాఘవరెడ్డి,కళాశాల అధ్యాపకులు డాక్టర్ శైలజ సి.ఎస్,డాక్టర్ శ్రీనివాస్ దేరంగ్,డాక్టర్ జి.చిన్నారెడ్డి,ఎల్.బి.ప్రదీప్,టి.బాలాజీ,డాక్టర్ వి.కృష్ణవేణి,డాక్టర్ ఎస్.గురుప్రసాద్,డాక్టర్ పి.రవీంద్రనాథ్ రెడ్డి తదితర అధ్యాపకులు,బోధనేతర సిబ్బంది,పెద్దఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు.




# గురుపూజోత్సవంలో డా. జె. శ్రీనివాస్ రెడ్డికి సన్మానం

**సిద్ధవటం ప్రజా సీమ**

కడప జిల్లా సిద్ధవటం మండలం వంతాటిపల్లి గ్రామానికి చెందిన ప్రముఖ విద్యావేత్త, జూనియర్ కళాశాల హిందీ అధ్యాపకులు డాక్టర్ జె. శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర స్థాయిలో ఘన సన్మానం అందుకున్నారు.రాజమహేంద్రవరంలోని టీటీడీ కళ్యాణ మండపంలో రాష్ట్ర హిందూ ఉపాధ్యాయ సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన గురుపూజోత్సవం సందర్భంగా విద్యారంగంలో ఆయన అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తించి శాలువాతో సత్కరించి, జ్ఞాపికతో పాటు ప్రశంసాపత్రాన్ని అందజేశారు.డాక్టర్ జె. శ్రీనివాస్ రెడ్డి విద్యార్థుల్లో విలువలతో కూడిన విద్యను పెంపొందించడంలో, హిందీ భాషాభివృద్ధికి విశేష కృషి చేయడంతో పాటు విద్యా, సామాజిక రంగాల్లో అందిస్తున్న సేవలను సభలో పలువురు ప్రముఖులు ప్రశంసించారు. ఆయన సేవలు యువ ఉపాధ్యాయులకు స్ఫూర్తిదాయకమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర హిందూ ఉపాధ్యాయ సమితి రాష్ట్ర నాయకులు, వివిధ జిల్లాల విద్యావేత్తలు, ఉపాధ్యాయులు, సామాజిక ప్రముఖులు పాల్గొన్నారు.
డా. జె. శ్రీనివాస్ రెడ్డికి రాష్ట్ర స్థాయిలో ఈ గౌరవం లభించడం పట్ల వంతాటిపల్లి గ్రామస్థులు, సిద్ధవటం మండల ప్రజలు, సహచర ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.




# నేడు వైకాపా ఆధ్వర్యంలో విద్యార్థి,యువత నిరసన ర్యాలీ

## - జయప్రదం చేయాలని సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ పిలుపు

## - పార్టీ నాయకులతో కలిసి గోడపత్రికలు ఆవిష్కరణ

**మదనపల్లె (ప్రజా సీమ)**

: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ నెల 28వ తేదీన జిల్లా కేంద్రమైన మదనపల్లె పట్టణంలో నిర్వహించనున్న విద్యార్థి,యువత నిరసన ర్యాలీని విజయవంతం చేయాలని మదనపల్లె నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త ఎస్.నిసార్ అహమద్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా సోమవారం ఆయన మాట్లాడుతూ డీఎస్సీ నియామకాల్లో చోటుచేసుకున్న అవకతవకలు,నిరుద్యోగ భృతి అమలులో ప్రభుత్వ వైఫల్యం,నీట్ పరీక్షలో వెలుగుచూసిన అక్రమాలపై సీబీఐతో సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ ఈ నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు.ఇందులో భాగంగా పట్టణంలోని బేబీ వెల్కమ్ హోమ్ నుండి కలెక్టర్ కార్యాలయం వరకు నిర్వహించనున్న ర్యాలీకి సంబంధించిన పోస్టర్లను ఎస్.నిసార్ అహమద్ ఆధ్వర్యంలో విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో మేధావుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి వి.ఎస్.రెడ్డి,యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మిద్దింటి కిషోర్,మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ జింకా చలపతి,కార్యదర్శి ఎస్.కె.ఇర్ఫాన్,ఎస్.టీ విభాగం రాష్ట్ర కార్యదర్శి ఆవుల మల్లికార్జున,యువజన నాయకులు హేమంత్ కుమార్,నాగరాజ రెడ్డి,శీలం రమేష్,చరణ్,బొమ్మిశెట్టి మధు,యోగానంద రెడ్డి,చిప్పిలి మల్లికార్జున రెడ్డి,బయ్యా రెడ్డి,ఈశ్వర్ నాయక్ ,కొత్తపల్లి మహేష్ బాబు,నాగమణి,అమ్మాజాన్,ముజీబ్,సత్తార్,ఫక్రుద్దీన్,ఎన్.నవాజ్,మాధవరెడ్డి,మాలేపాడు చలపతి,ముజీబ్,అనుబంధ విభాగాల నాయకులు,కార్యకర్తలు,గిరిజన సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.



# ఎస్సీ జాబితా సాధనకై రజకులు ఐకమత్యంతో ముందుకు సాగాలి







## - ఏపీలో 25 లక్షల మంది రజకుల వెనుకబాటు దూరం చేయాలి

## - రాష్ట్ర రజకుల ఐక్యత రౌండ్ టేబుల్ సమావేశంలో నేతలు డిమాండ్

## - హాజరైన ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా

**మదనపల్లె (ప్రజా సీమ) :**

రజకులను ఎస్సీ జాబితాలో చేర్చడంతో పాటు,వెనుకబాటును దూరం చేయాలని రజక సంఘాల నాయకులు ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. ఆదివారం మదనపల్లె పట్టణం శేషసాయి కళ్యాణ మండపం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రజకుల ఐక్యత రౌండ్ టేబుల్ సమావేశం ఘనంగా నిర్వహించారు.రజక సంఘాల సమాఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ముసలికుంట నాగయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి రజక కుటుంబ సభ్యులు పెద్దఎత్తున హాజరయ్యారు.ఈ సందర్భంగామదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా మాట్లాడుతూ రజకుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.త్వరలో జరిగే శాసనసభ సమావేశాల సమయంలో రజకులకు ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేసే విధంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి న్యాయం జరిగే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు.రజకులను నియోజకవర్గంలో అన్నివిధాల అభివృద్ధి చేయడానికి తమ సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని ప్రకటించారు.అనంతరంవక్తలు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 25 లక్షల మంది రజకుల చిరకాల స్వప్నం ఎస్సీ కులాల జాబితాలో చేర్పించే విధంగా కూటమి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాన్ని నెరవేర్చి అసెంబ్లీ తీర్మానాన్ని కేంద్ర ప్రభుత్వానికి పంపి కార్యరూపం దాల్చే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు.కేవలం కులవృత్తిని నమ్ముకున్న రజకులు తరాలుగా దుర్లభమైన జీవితాలు గడుపుతూ ఆర్థిక, సామాజిక ,రాజకీయవిద్య,ఉద్యోగ రంగాలలో వెనుకబడి అనేక బాధలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఏపీలో టిడిపి ఆవిర్భావం నుంచి రజకులు పార్టీకి అండగా ఉంటున్నారని గుర్తుచేశారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,మంత్రి నారా లోకేష్ బాబులు ఇచ్చిన వాగ్దానాన్ని అమలుపరిచే దిశగా కృషి చేయాలని కోరారు.అలాగే బిసి కార్పొరేషన్ ద్వారా 50 శాతం సబ్సిడీ రుణాలు అందించి నిరుపేద రజకుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని కోరారు.50 ఏళ్ళు నిండిన రజకులకు పింఛన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.రజక మహిళల భద్రత కోసం రక్షణ చట్టం తీసుకు రావాలని,ప్రతి మండల కేంద్రంలో రజక కమ్యూనిటీ భవనాలకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.గ్రామస్థాయి ప్రాథమిక విద్య నుండి పీజి వరకు రజకులకు ఉచిత నాణ్యమైన విద్యను అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.రజకుల కులవృత్తి నిర్వహణకు దోబిఘాట్లను,వర్క్ షెడ్లను మంజూరు చేయడంతో పాటు మౌలిక సదుపాయాలు కల్పనకు ప్రత్యేకంగా నిధులు మంజూరు చేయాలన్నారు. ముఖ్యంగా రజకులను ఎస్సీ జాబితాలో చేర్చే విధంగా జాతిని మేల్కొల్పి చైతన్య పరచడానికి రాష్ట్ర రజకుల రౌండ్ టేబుల్ సమావేశాలు ఏర్పాటు చేయడం జరుగుతొందని,ఇందులో భాగంగా అన్నమయ్య జిల్లా మదనపల్లె నందు జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి పెద్దఎత్తున తరలివచ్చి జయప్రదం చేసినందుకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో రజక సంఘాల సమాక్య రాష్ట్ర వర్కింగ్ చైర్మన్ ముసల కుంట నాగయ్య,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్నిజిల్లాలకు చెందిన రజక సంఘం నాయకులు,మదనపల్లె రజక సంఘాల కార్య నిర్వాహక కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ముద్రగడ పద్మనాభం చివరి కోరికలే అమలు చేశాం

## -ముద్రగడ గిరిబాబు భావోద్వేగం.

**కాకినాడ జిల్లా (ప్రజా సీమ )**

కిర్లంపూడి ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ముద్రగడ గిరిబాబు కిర్లంపూడిలో నిర్వహించిన మీడియా సమావేశంలో తన తండ్రి, దివంగత ముద్రగడ పద్మనాభం జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు.తండ్రి మరణానంతరం జరిగిన పరిణామాలపై స్పందించిన ఆయన, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తమ కుటుంబానికి అండగా నిలిచి, కుమారుడిలా బాధ్యత తీసుకుని పాడె మోసిన విషయాన్ని ఎప్పటికీ మరువలేమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా జగన్‌కు పాదాభివందనం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.అలాగే రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్‌తో పాటు సంతాపం తెలిపిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. తమ కుటుంబానికి అండగా నిలిచిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగ, పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.ముద్రగడ పద్మనాభం చివరి కోరిక మేరకే అన్ని కార్యక్రమాలు నిర్వహించామని గిరిబాబు వెల్లడించారు. ఇంటి ప్రాంగణంలోనే తనను ఖననం చేయాలని, పెద్దకర్మ, చిన్నకర్మ వంటి కార్యక్రమాలు నిర్వహించవద్దని, తన భార్య పసుపు, కుంకుమ తొలగించవద్దని తండ్రి ముందుగానే సూచించారని చెప్పారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి అధికారిక లాంఛనాలు స్వీకరించవద్దని, ఎవరి వద్దా చేయి చాచవద్దని కూడా స్పష్టంగా చెప్పారని పేర్కొన్నారు.కుమార్తె బార్లపూడి క్రాంతిని భౌతికకాయం వద్దకు అనుమతించకపోవడానికి కూడా తండ్రి చివరి కోరికే కారణమని గిరిబాబు తెలిపారు. “ఆమె నీడ కూడా తనపై పడకూడదని” తండ్రి బ్రతికుండగానే చెప్పారని, ఆమె కేవలం నాలుగు సార్లు మాత్రమే ఆయనను చూసేందుకు వచ్చారని ఆరోపించారు. హైదరాబాద్‌లో ఆస్పత్రిలో కోమాలో ఉన్న సమయంలో కూడా తల్లిని పరామర్శించలేదని ప్రశ్నించారు.తండ్రి చివరి కోరికలను పోలీసులకు వివరించినప్పటికీ అధికార బలంతో క్రాంతిని తీసుకువచ్చారని, ప్రభుత్వం లాంఛనాలు వద్దని చెప్పినా బలవంతంగా ‘గార్డ్ ఆఫ్ ఆనర్’ నిర్వహించారని ఆరోపించారు. దీంతో ముద్రగడ గౌరవానికి భంగం కలిగిందని అన్నారు.అంబటి రాంబాబుపై కేసు నమోదు చేయడం సరికాదని పేర్కొన్న గిరిబాబు, కేసులు పెట్టాలంటే తమ కుటుంబ సభ్యులందరిపైనా పెట్టాలని డిమాండ్ చేశారు. అంబటి రాంబాబును ఎప్పుడు విచారణకు పిలిచినా తాము హాజరవుతామని స్పష్టం చేశారు.చివరగా, ప్రత్తిపాడు నియోజకవర్గ ప్రజలను ఎప్పటికీ విడిచిపెట్టొద్దని, పదవుల కోసం కాకుండా ప్రజల కోసం పోరాడాలని తన తండ్రి చివరి సూచన చేశారని గిరిబాబు తెలిపారు. పదవుల కంటే ధర్మమే ముఖ్యమని, ప్రజల ఆకలి తీర్చే రాజకీయాలే చేయాలని ముద్రగడ పద్మనాభం తనకు బోధించారని పేర్కొన్నారు.



# ఇంటింటికి కూటమి ప్రభుత్వం కార్యక్రమం విజయవంతం





## -ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించిన చినరాజప్ప, తుమ్మల బాబు

**కాకినాడ జిల్లా (ప్రజా సీమ )**

పెద్దాపురంరాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికీ చేర్చాలనే లక్ష్యంతో చేపట్టిన “ఇంటింటికి కూటమి ప్రభుత్వం” కార్యక్రమాన్ని పెద్దాపురం నియోజకవర్గంలోని తిరుపతి గ్రామంలో సోమవారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, కాకినాడ జిల్లా జనసేన అధ్యక్షుడు, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు పాల్గొని గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలు, పరిపాలనలో తీసుకొచ్చిన పారదర్శకతను ప్రజలకు వివరించారు.ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని నాయకులు తెలిపారు. గ్రామీణాభివృద్ధి, తాగునీటి సదుపాయం, రహదారులు, విద్య, వైద్యం, వ్యవసాయం, మహిళా సాధికారత, యువత ఉపాధి వంటి రంగాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు.
గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పనులు నిలిచిపోవడం, ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులు, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై పడిన ప్రభావాన్ని కూడా ప్రజలకు వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో ఎన్నికల హామీలను దశలవారీగా అమలు చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు.కార్యక్రమానికి గ్రామ ప్రజలు విశేష స్పందన వ్యక్తం చేశారు. నాయకులు నేరుగా ఇళ్లకు వచ్చి ప్రభుత్వ కార్యక్రమాలను వివరించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, అభివృద్ధి కార్యక్రమాలకు తమ సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, జనసేన, తెలుగుదేశం, బీజేపీ నాయకులు, కూటమి కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాసీమ

## గొల్లప్రోలు నూతన మున్సిపల్ కమిషనర్‌కు బీజేపీ నాయకుల మర్యాదపూర్వక స్వాగతం - పట్టణ సమస్యలపై వినతి

**కాకినాడ జిల్లా (ప్రజా సీమ )**

గొల్లప్రోలు మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన శ్రీమతి దివిజ సంపతి గారిని బీజేపీ నాయకులు సోమవారం మున్సిపల్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా గొల్లప్రోలు పట్టణ అధ్యక్షుడు చిట్టా మధు కమిషనర్‌కు పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.
అనంతరం జరిగిన సమావేశంలో పట్టణంలో నెలకొన్న పలు మౌలిక సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా పారిశుధ్య నిర్వహణను మెరుగుపరచడం, తాగునీటి సరఫరాను సక్రమంగా అందించడం, వీధి దీపాల నిర్వహణ, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధిపై ప్రత్యేక చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా చిట్టా మధు మాట్లాడుతూ, నూతన కమిషనర్ సమర్థవంతమైన నాయకత్వంలో గొల్లప్రోలు మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యల పరిష్కారం, పట్టణ అభివృద్ధి కార్యక్రమాల్లో బీజేపీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. దీనికి స్పందించిన కమిషనర్ దివిజ సంపతి మాట్లాడుతూ, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజల సహకారంతో పట్టణ అభివృద్ధికి కృషి చేస్తామని, సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మలిరెడ్డి నారాయణరావు, కర్రీ సత్యనారాయణతో పాటు పలువురు బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



## సేవా కార్యక్రమాల్లో యువత భాగస్వాములు కావాలి

- ప్రముఖ సినీ నటుడు షఫీ సూచనలు
- ఘనంగా సన్మానించిన హెల్పింగ్ మైండ్స్ బృందం

**మదనపల్లె (ప్రజా సీమ) :**

పీలేరు నియోజకవర్గం, గుర్రంకొండకు సోమవారం ప్రముఖ సినీ నటుడు షఫీ విచ్చేశారు. ఈ నేపథ్యంలో హెల్పింగ్ మైండ్స్ బృందం మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలువ కప్పి ఆత్మీయంగా సన్మానించారు. తమ సంస్థ సేవా కార్యక్రమాలు మరింత ముందుకు వెళ్లేలా సన్నాహాలు చేస్తున్నట్లు హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకుడు అబూబక్కర్ సిద్దిక్ తెలిపారు. ఈ సందర్భంగా హెల్పింగ్ మైండ్స్ సేవా కార్యక్రమాలను షఫీ ప్రశంసిస్తూ ఇదే స్ఫూర్తితో కార్యక్రమాలను విస్తృతం చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుర్రంకొండ హెల్పింగ్ మైండ్స్ ఇంచార్జీలు మోఖద్దర్, ఆబిద్ సంస్థ సభ్యులు బాషా, ముజమిల్, ముషారఫ్ , అమీన్, సమీర్ పాల్గొన్నారు.



## మిట్స్ ఎన్‌సీసీ క్యాడెట్స్ అద్వితీయ ప్రతిభ

- జాతీయస్థాయి ఆర్మీ అటాచ్‌మెంట్ క్యాంప్‌కు ఎంపిక

**మదనపల్లె (ప్రజా సీమ) :**

మదనపల్లె సమీపంలోని (మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్) మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీకి చెందిన ఎన్‌సీసీ విభాగం విద్యార్థులు ప్రతిష్టాత్మక జాతీయ స్థాయి ఆర్మీ అటాచ్‌మెంట్ క్యాంపులో పాల్గొన్నట్లు వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి. యువరాజ్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 35 (ఏ) ఆంధ్ర బెటాలియన్ ఎన్‌సీసీ, చిత్తూరు ఆధ్వర్యంలో తిరుపతి గ్రూప్ నుంచి ఎంపికైన మిట్స్‌కు చెందిన 10 మంది క్యాడెట్లు 20 మద్రాస్ రెజిమెంట్లో 76 ఇన్‌ఫెంట్రీ నిర్వహించిన పది రోజుల ఆర్మీ అటాచ్‌మెంట్, సికింద్రాబాద్ శిక్షణా శిబిరంలో విజయవంతంగా పాల్గొన్నారు. ఈ శిక్షణా శిబిరంలో క్యాడెట్లు భారత సైన్యం జీవన విధానం, క్రమశిక్షణ, యుద్ధ పరిస్థితుల్లో సైనికులు అనుసరించే విధానాలు, సైనిక కార్యకలాపాలకు సంబంధించిన అంశాలను ప్రత్యక్షంగా అభ్యసించారు. అలాగే ఎస్ఐజీ, ఇన్‌సాస్ వంటి ఆధునిక ఆయుధాల వినియోగం, వాటి సాంకేతిక విశేషాలపై అవగాహన పొందారు. అదనంగా మ్యాప్ రీడింగ్, ఫీల్డ్ క్రాఫ్ట్, యుద్ధ వ్యూహాలు, సైనిక విన్యాసాలు, యుద్ధ సమయంలో అనుసరించే విధానాలపై శిక్షణను పొందారు. ఈ జాతీయ స్థాయి ఆర్మీ అటాచ్‌మెంట్ క్యాంప్‌లో పాల్గొనడం ద్వారా క్యాడెట్లలో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, దేశభక్తి మరింత పెంపొందాయని వైస్ ఛాన్సలర్ తెలిపారు. అలాగే ఈ శిక్షణ ఎన్‌సీసీ 'బి' మరియు 'సి' సర్టిఫికెట్ పరీక్షలకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. మిట్స్ క్యాడెట్లు జాతీయ స్థాయి ఆర్మీ శిక్షణా శిబిరంలో పాల్గొనడం విశ్వవిద్యాలయానికి గర్వకారణమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన 35(ఏ) ఆంధ్ర బెటాలియన్ ఎన్‌సీసీ, చిత్తూరు కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఎన్. వి. మోనిస్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ లెఫ్టినెంట్ కల్నల్ పి. లోగనాథన్, అలాగే ఎన్‌సీసీ గ్రూప్ హెడ్‌క్వార్టర్స్, తిరుపతి అధికారులకు క్యాడెట్లు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్మీ అటాచ్‌మెంట్ క్యాంప్‌లో విజయవంతంగా పాల్గొన్న క్యాడెట్లను మిట్స్ ఫౌండర్ అండ్ ఛాన్సలర్ డాక్టర్ ఎన్. విజయ భాస్కర్ చౌదరి, ప్రో-ఛాన్సలర్ ఎన్. ద్వారకానాథ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, వైస్ ఛాన్సలర్ డాక్టర్ సి. యువరాజ్, రిజిస్ట్రార్ డాక్టర్ డి. ప్రదీప్ కుమార్, ఎన్‌సీసీ ఆఫీసర్ కెప్టెన్ నవీన్ కుమార్ అభినందించారు.




# పార్లమెంట్ స్థానాల పెంపు దేశ విచ్ఛిన్నానికి సంకేతం






- దేశ రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్న భాజపా ప్రభుత్వం
- రాజ్యాంగాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ నిర్విరామ కృషి
- మాజీ కేంద్రమంత్రి చింతా మోహన్ వెల్లడి

**మదనపల్లె (ప్రజా సీమ) :**

భారతదేశ చరిత్రలో మదనపల్లెకు ఎంతో గొప్ప ఘనచరిత్ర ఉందని కాంగ్రెస్ పార్టీ మాజీ కేంద్రమంత్రి మాజీ ఎంపీ చింతా మోహన్ పేర్కొన్నారు. సోమవారం అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లె పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎస్. రెడ్డి సాహెబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి చింతా మోహన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలతో భారతదేశానికి, డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ అందించిన అతిపెద్ద రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన ఆవశ్యకత నేడు ఏర్పడిందని పేర్కొన్నారు. ప్రపంచంలో ఏదేశానికి లేనంత అతిపెద్ద రాజ్యాంగం భారతదేశానికి ఉందని, ప్రపంచ దేశాలు ఈ విషయాన్ని స్పష్టం చేశాయని గుర్తుచేశారు. అటువంటి రాజ్యాంగం ఎన్డీఏ పాలనలో కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రి అమిత్ షాలు అవలంబిస్తున్న విధానాలతో ప్రమాదంలో పడబోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో అంబేద్కర్ అందించిన రాజ్యాంగం శ్రీపై కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని ప్రకటించారు. ఇదే పరిస్థితి కొనసాగితే భారతదేశానికి రాబోవు కాలంలో గడ్డు పరిస్థితులు ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. ఈ జూలై మరియు ఆగస్టు మాసాలు రాజ్యాంగానికి సంక్షోభకరంగా మారనున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఆనాడు అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించే సమయంలో దక్షిణ, ఉత్తర భారతదేశంలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా సమతుల్యతను పాటించే విధంగా పార్లమెంటు స్థానాల విభజన చేయటం జరిగిందని వివరించారు. ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లో దేశంలోని ఉత్తరదక్షిణ భారత, దేశంలోని పార్లమెంట్ స్థానాల పెంపు నిర్ణయం దేశ విచ్ఛినానికి కారణం కాబోతోందని హెచ్చరించారు. ఇందుకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రెండు రాష్ట్రాలుగా విడిపోవడానికి కారణం స్థానాలలో హెచ్చు తగ్గులేనని గుర్తుచేశారు. ఇందులో ఆంధ్రప్రదేశ్ వైపు అసెంబ్లీ స్థానాలు ఎక్కువగా ఉండటం, తెలంగాణలో స్థానాలు తక్కువ కావడం, వారి కోర్కెలకు ప్రాధాన్యతనివ్వకుండా ఆంధ్రప్రదేశ్ వైపు నుండి ధిక్కరించడం మూలంగానే నేడు ఒకటి రెండు రాష్ట్రాలుగా మారిందన్నారు. ఈ పార్లమెంటు సమావేశాల్లో కేంద్రం తీసుకోబోతున్న నిర్ణయం వల్ల భారత దేశంలో కూడా ఇదే పరిస్థితి ఉత్పన్నమయ్యే ప్రమాదం లేకపోలేదన్నారు. ఇది భారత రాజ్యాంగం సంక్షోభానికి కారణమవు తుందన్నారు. ఇందులో భాగంగా భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడానికి కాంగ్రెస్ పార్టీ చాలా గట్టి ప్రయత్నం చేస్తుందని స్పష్టం చేశారు. నేడు దేశవ్యాప్తంగా అన్నివర్గాల ప్రజల్లోనూ అసంతృప్తి తారాస్థాయికి పెరిగిందన్నారు. దీనివల్ల ప్రజలెవ్వరు సంతోషంగా లేరని తెలిపారు. చదువు విలువ తెలియని ప్రధాని మోదీ, మంత్రి అమిత్ షాలు చేస్తున్న ప్రయత్నం వలన దేశానికి తీవ్ర నష్టమన్నారు. కాగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గత మూడు దశాబ్దాలుగా రెండు కుటుంబాలు మాత్రమే పాలన సాగిస్తున్నాయని, దీనివల్ల బలిజ, కాపు వర్గాల్లో అధికారం కోసం తీవ్రమైన అసంతృప్తి పెరిగి పోతోందన్నారు. ఒకటి చంద్రబాబు కుటుంబం అయన 19 ఏళ్ళు సియంగా పాలన సాగించబోతున్నారని, మరోవైపు వైఎస్ కుటుంబం 11 ఏళ్ళ పాలన పూర్తి చేసిందని చెప్పారు. ఏపీలో బలిజ, కాపు వర్గాలకు కాంగ్రెస్ పార్టీ సాదర స్వాగతం పలుకుతుందని భవిష్యత్తులో వారికి అధికారం ఇచ్చేది కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని ప్రకటించారు. ఈ సమావేశంలో నాయకులు రెడ్డి సాహెబ్, మీనా కుమారి, డాక్టర్ అఫ్సర్ షరీఫ్, అన్నమయ్య జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శరత్ కుమార్ రెడ్డి, ఈశరయ్య, మహబూబ్ పీర్, నాగరాజు, ఖాసీం వలి, ఈశ్వరమ్మ, అల్లాబక్షు, హబీబ్, బావాజాన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంటల బీమాతో రైతుకు భరోసా





## ఖరీఫ్--2026-27 సీజన్‌లో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి -- వ్యవసాయ శాఖ

**పుల్లంపేట ప్రజాసీమ న్యూస్:**

ఖరీఫ్--2026-27 సీజన్‌లో ప్రభుత్వం అమలు చేస్తున్న పంటల బీమా పథకాన్ని ప్రతి రైతు తప్పనిసరిగా వినియోగించుకోవాలని అధికారులు పిలుపునిచ్చారు. పుల్లంపేట మండల పరిషత్ కార్యాలయ సభా భవనంలో వ్యవసాయ శాఖ, వివిధ బ్యాంకుల మేనేజర్లు సంయుక్తంగా రైతులకు పంటల బీమాపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.
ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ఎస్. ప్రవీణ్ మాట్లాడుతూ, ఈ ఖరీఫ్ సీజన్‌లో వరి పంటను ప్రధానమంత్రి పంటల బీమా పథకం (గ్రావీఖీదీ) కింద, వేరుశనగ, అరటి పంటలను పునర్వ్యవస్థీకరించిన వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం కింద ఎంపిక చేసినట్లు తెలిపారు. వరి పంటకు ఎకరాకు రైతు ప్రీమియం ?840, వేరుశనగకు ?560, అరటికి ?3,025గా నిర్ణయించినట్లు వివరించారు. వరి పంటకు ఆగస్టు 15 వరకు, వేరుశనగ, అరటి పంటలకు జూలై 31 వరకు నమోదు చేసుకునే అవకాశం ఉందన్నారు.
ఏప్రిల్--2026 తర్వాత పంట రుణం తీసుకున్న రైతుల బీమా ప్రీమియం సంబంధిత బ్యాంకు రుణ ఖాతాల నుంచి జమ అవుతుందని, బీమా వద్దనుకునే రైతులు గడువు తేదీకి వారం రోజుల ముందే బ్యాంకులో దరఖాస్తు సమర్పించాలని సూచించారు. రుణం తీసుకోని రైతులు స్వర్ణ గ్రామ/వార్డు సచివాలయ సేవా కేంద్రాలు, సీఎస్‌సీ కేంద్రాల ద్వారా అవసరమైన ధ్రువపత్రాలతో నమోదు చేసుకోవచ్చన్నారు. ఎంపీడీవో జయశ్రీ మాట్లాడుతూ, ఎల్‌నీనో ప్రభావంతో మండలంలో వర్షపాతం తగ్గి భూగర్భ జలాలు క్షీణిస్తున్నాయని, రైతులు నీటి ఆధారిత పంటలకు బదులుగా ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. టీడీపీ మండల ఇన్‌చార్జ్ కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు మాట్లాడుతూ, ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే నష్టాల నుంచి రక్షణ పొందేందుకు రైతులందరూ పంటల బీమా పథకాన్ని తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, కెనరా బ్యాంక్, ఎస్‌బీఐ, బీసీసీబీ బ్యాంకుల మేనేజర్లు, వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# కూటమి పాలనలో ప్రగతి పథం,,





## ఇంటింటికీ సంక్షేమ ఫలం,,

## రాజంపేటలో ముమ్మరంగా తెదేపా "డోర్ టు డోర్" ప్రచార కార్యక్రమం

## పాల్గొన్న నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు

**రాజంపేట,(ప్రజా సీమ)**

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా చేపట్టిన "డోర్ టు డోర్ ఇంటింటికీ తెలుగుదేశం" ప్రచార కార్యక్రమంలో భాగంగా, సోమవారం సాయంత్రం రాజంపేట పట్టణంలోని 21వ వార్డులో విస్తృత ప్రచారం నిర్వహించారు. రాజంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు ఈ కార్యక్రమంలో పాల్గొని, ఇంటింటికీ వెళ్తూ కూటమి ప్రభుత్వ పథకాలు, సాధించిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "గత ప్రభుత్వ దురాగతాలను తుడిచిపెట్టి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం పారదర్శక పాలనతో ప్రజల్లో నూతన నమ్మకాన్ని నింపింది అని స్పష్టం చేశారు. రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా కూటమి ప్రభుత్వం వేగంగా ముందుకు సాగుతోందని చమర్తి జగన్ మోహన్ రాజు పేర్కొన్నారు. గత పాలనలో నిలిచిపోయిన అభివృద్ధి పనులను పరుగులు తీయిస్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రజా సేవలను మరియు సంక్షేమ ఫలాలను అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పట్టణానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రజాసీమ

# కమీషనర్ తో ముఖాముఖి కార్యక్రమానికి అనూహ్య స్పందన





ప్రొద్దుటూరు జూలై 27 ప్రజా సీమ:

## ఫోన్ కాల్ ద్వారా ఒక గంటలో 26 ఫిర్యాదులు నమోదు

## వచ్చిన ఫిర్యాదులలో పారిశుధ్యం, త్రాగునీరు, వీధి దీపాలు ప్రధాన సమస్యలుగా నమోదు

## ఫలించిన నూతన కమీషనర్ శ్రీనివాస విశ్వనాధ్ ప్రయత్నం

ప్రజా సమస్యలు పరిష్కారానికి నూతన కమీషనర్ ఎంచుకున్న మార్గం 'కమీషనర్ తో ముఖాముఖీ' కార్యక్రమం విజయవంతం అయ్యింది. సోమవారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫోన్ ఇన్ ప్రోగ్రాంకి ప్రజల నుంచి అనూహ్య స్పందన వచ్చింది. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన ముఖాముఖీ కార్యక్రమం గంట వ్యవధిలోనే 26 ఫిర్యాదులు ప్రజల నుంచి ఫోన్ ద్వారా నమోదు చేసారు. నమోదు అయిన సమస్యలలో పారిశుధ్యం, త్రాగునీరు, వీధి దీపాల తదితర ప్రజా సమస్యలు అగ్రభాగంలో నిలువగా మురుగునీరు నిర్వహణ, ట్రాఫిక్, ఎంక్రోచ్చమెంట్ సమస్యలు కూడా వచ్చిన ఫిర్యాదులలో ఉన్నాయి. ఫోన్ ద్వారా వచ్చిన ప్రతి ఫిర్యాదును స్వయంగా కమీషనర్ నమోదు చేసి సత్వర పరిష్కారం కోసం ఫిర్యాదులను సంబంధిత అధికారులకు పంపడం జరిగింది. ఈ సందర్భంగా కమీషనర్ తూతిక శ్రీనివాస విశ్వనాధ్ మాట్లాడుతూ దివ్యాంగులు, వృద్దులు, ఆరోగ్యం సరిగ్గా లేనివారు, మహిళలు, విద్యార్థులు సోమవారం జరిగే పి.జీ.ఆర్.ఎస్ కార్యక్రమాన్ని సక్రమంగా ఉపయోగించుకోవడం లేకపోవడం వలన సమస్యల పరిష్కారానికి కమీషనర్ తో ముఖాముఖీ అనే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. దీని ద్వారా మున్సిపాలిటీ సేవలు మరింత చేరువగా ప్రజలకు అందుబాటులో రానున్నాయని అలాగే అధికారులలో జవాబుదారితనం పెరిగి పారదర్శకంగా ప్రజలకు సేవలు అందించడానికి వీలుంటుందని కమీషనర్ అన్నారు. సంబంధిత అధికారులను సమన్వయం చేసుకొని ప్రతీ సమస్యను స్వయంగా పరిష్కరించడానికి కృషి చేస్తానని కమీషనర్ అన్నారు. ప్రతీ సోమవారం రోజువారి జరిగే పి.జీ.ఆర్.ఎస్ కార్యక్రమానికి గంట ముందు ఉదయం 9 గంటల నుండి పది గంటల వరకు కమీషనర్ తో ముఖాముఖీ ఫోన్ ఇన్ కార్యక్రమం జరుగుతుందని సనస్యల పరిష్కారానికి ప్రజలు ఈ కార్యక్రమాన్ని తప్పక ఉపయోగించుకోవాలని కమీషనర్ శ్రీనివాస విశ్వనాధ్ అన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ మంజునాథ్ గౌడ్, మున్సిపల్ ఇంజనీర్ ఎం. శ్రీనివాసులు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరులు యశోద, రాజేష్, అసిస్టెంట్ సిటీ ప్లానర్ కృష్ణ, అసిస్టెంట్ ఇంజనీర్ సురేంద్ర, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎం. రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# పంట భీమా రైతుకు రక్షణ కవచం లాంటిది

## మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి

ముద్దనూరు( ప్రజా సీమ):

మండలంలోని రైతులు ఖరీఫ్ లో సాగు చేసిన వ్యవసాయ మరియు ఉద్యాన పంటలకు ప్రీమియం డబ్బులు చెల్లించి ప్రధానమంత్రి పసల్ భీమాను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పకృతి విపత్తులు సంభవించినప్పుడు, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో అమలు చేస్తున్న పథకాన్ని ఉపయోగించుకొని లబ్ది పొందాలి అన్నారు. పంటల భీమా రైతుకు ధీమా వంటిది అన్నారు.ప్రస్తుతం ఎలినినో ప్రభావం వల్ల సకాలంలో వర్షాలు రాక పంటల దిగుబడులపైన తీవ్ర ప్రభావం పడి దిగుబడుల్లో గణనీయమైన మార్పులు వచ్చే అవకాశం ఉంది అన్నారు.

### పంటల బీమా పథకం రెండు రకాలు,,,

ప్రధానమంత్రి పసల్ భీమా పథకం,దిగుబడుల అంచనా బట్టి లబ్ది పొందే అవకాశం. వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం ఖరీఫ్ 2026 సంవత్సరం పంట వారిగా ప్రీమియం చెల్లించుటకు చివరి అవకాశం ఈ నెల 31 వ తేదీ అని వివరించారు. పంట ఋణం పొందని రైతులు కామన్ సర్వీస్ సెంటర్ ద్వారా ప్రీమియం చెల్లించవలెను. నమోదు చేసుకునేటప్పుడు రైతులు ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ బుక్, పట్టాదారు పాస్ బుక్, పంట ధృవీకరణ పత్రము మరియు ఆధార్ కు అనుసంధానమైన మొబైల్ నెంబర్ వివరములు జతపరచవలెనని తెలిపారు.

ప్రధాన మంత్రి పసల్ భీమా క్రింద ప్రీమియం చెల్లించుటకు ఆఖరి తేదీలు వరి పంటకు - 15 ఆగస్టు 2026 వరకు కంది, జొన్న, మినుము, ఉల్లి, పసుపు - 31 జూలై 2026 వరకు చెల్లించాలన్నారు. రైతు వాటా ప్రీమియం ఎకరాకు

వరి - 85 రూపాయలు
కంది - 36 రూపాయలు
జొన్న - 38 రూపాయలు
మినుము - 38 రూపాయలు
ఉల్లి - 91 రూపాయలు
పసుపు - 182 రూపాయలు చొప్పున చెల్లించాలని కోరారు.

వాతావరణ ఆధారిత పంటల బీమా పథకం క్రింద ప్రీమియం చెల్లించుటకు ఆఖరి తేదీ -31 జూలై 2026 వేరుశనగ, చీనీ/బత్తాయి, పత్తి, అరటి రైతు వాటా ప్రీమియం ఎకరాకు రూపాయలల్లో

వేరుశనగ - 567
చీనీ/బత్తాయి - 2782
పత్తి - 2023
అరటి - 3061 చొప్పున రైతులు ఆయా రైతు సేవా కేంద్రాల్లో సిబ్బందిని సంప్రదించి పంట సాగు ధ్రువీకరణ పత్రం



పొంది సమీప మీ సేవా కేంద్రాల్లో గాని, కామన్ సర్వీస్ సెంటర్లో గాని,సమీప సచివాలయంలో గాని ప్రీమియం డబ్బులు చెల్లించి సంబంధిత రసీదు పత్రం పొంది జాగ్రత్తగా భద్రపరచుకోవాలి అన్నారు.

# జోరుగా ఇంటింటికి తెలుగుదేశం,,,

## మొదటి రోజే నాలుగవ స్థానంలో రాజంపేట

రాజంపేట ( ప్రజా సీమ)

ఇంటింటికి తెలుగుదేశం డోర్ టు డోర్ విసిట్ కార్యక్రమంలో మొదటి రోజే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో రాజంపేట 4 వ స్థానానికి చేరుకోవడం చాలా గొప్ప విషయం అని తెలుగుదేశం పార్టీ పార్లమెంట్ లీగల్ సెల్ అధ్యక్షులు తరిగోపుల లక్ష్మీనారాయణ తెలిపారు. ఉదయం నుండి అసెంబ్లీ ఇంచార్జి చమర్తి జగన్మోహన్ రాజు రాజంపేట నియోజక వర్గం లోని 288 బూతుల కన్వీనర్ లను కో కన్వీనర్లు ను వివిధ అధ్యక్షులను ప్రోత్సహించి డోర్ టు డోర్ కార్యక్రమంలో 4 వ స్థానం వచ్చేటట్లు కృషి చేసినందుకు తెలుగుదేశం నాయకులు అందరూ వారిని అభినందించారు..భవిష్యత్తులో అందరి సహకారం తో మొదటి స్థానానికి రావడానికి కృషి చేస్తామని జగన్మోహన్ రాజు అన్నారు. సోమవారం రోజు మధ్యాహ్నం రాజంపేట పట్టణం లోని నూనె వారిపల్లి .ఎగువగడ్డ..రాంనగర్ మొదలగు ప్రాంతం లలో నాయకులతో కలిసి పర్యటించారు.. ఈ కార్యక్రమం లో డాక్టర్ సుధాకర్..తరిగోపుల సంజీవ రావు, బాసినేని వెంకటేశ్వర్లు నాయుడు. డాక్టర్ నవీన్ కుమార్..క్లస్టర్ ఇంచార్జి కొల్లి రెడ్డయ్య నాయుడు..గండికోట గుల్జార్ భాషా .బూత్ కన్వీనర్ అలీ షేర్.కమ్మ సంఘం అధ్యక్షులు గొల్లపూటి శివనారాయణ చౌదరి..మేక



నరసింహులు..జానీ..మహమ్మద్..మీసాల వెంకట సుబ్బయ్య . బి.సి.నాయకుడు బూత్ కన్వీనర్ రాంనగర్ నరసింహ..మొదలగు వారు ఈ కార్యక్రమం లో పాల్గొని విజయవంతం చేసారు..

# ప్రీ-స్కూల్ నిర్వాహకురాలిని బెదిరింపులు

## డబ్బులు వసూలు చేసిన ఐదుగురు అరెస్టు

## కడప డీఎస్పీ బాలస్వామి రెడ్డి వెల్లడి

కడప జూలై 27 ( ప్రజా సీమ):



అనుమతుల అంశాన్ని ఆసరాగా చేసుకుని ఓ ప్రీ-స్కూల్ నిర్వాహకురాలిని కత్తితో బెదిరించి నగదు వసూలు చేసిన కేసులో ఐదుగురిని అరెస్టు చేసినట్లు కడప డీఎస్పీ బాలస్వామి రెడ్డి తెలిపారు. సోమవారం కడప తాలూకా పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన కేసు వివరాలను వెల్లడించారు. డీఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం... కడప నగరంలోని తిలక్‌నగర్‌లో నిర్వహిస్తున్న ప్రీ-స్కూల్‌కు అనుమతులు లేవనే విషయాన్ని ఆసరాగా చేసుకున్న నిందితులు, పాఠశాల నిర్వాహకురాలిని పలుమార్లు బెదిరించి డబ్బులు డిమాండ్ చేశారు. తొలుత కత్తితో బెదిరించి నగదు తీసుకోవడంతో పాటు ఫోన్‌పే ద్వారా కూడా డబ్బులు బదిలీ చేయించుకున్నట్లు పోలీసులు గుర్తించారు. అనంతరం మరోసారి పెద్ద మొత్తంలో నగదు ఇవ్వాలని బెదిరిస్తూ, పాఠశాలలోకి ప్రవేశించి వీడియోలు, ఫొటోలు చిత్రీకరించి, డబ్బులు ఇవ్వకపోతే పాఠశాలను మూయిస్తామని హెచ్చరించినట్లు వచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి ఐదుగురు నిందితులను అరెస్టు చేసినట్లు తెలిపారు. వారి వద్ద నుంచి నేరానికి ఉపయోగించిన ఒక కత్తి తో పాటు బాధితురాలి నుంచి వసూలు చేసిన నగదులో రూ.3,000 స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. కేసులో మిగిలిన నిందితుల పాత్రపై దర్యాప్తు కొనసాగుతోందని డీఎస్పీ తెలిపారు.ఈ కేసును వేగంగా ఛేదించి నిందితులను అరెస్టు చేసి నేరానికి ఉపయోగించిన వస్తువులను స్వాధీనం చేసుకున్న కడప తాలూకా పోలీస్ స్టేషన్ అధికారులను, సిబ్బందిని డీఎస్పీ బాలస్వామి రెడ్డి అభినందించారు.

# చందోలు ఆలయాలను సందర్శించిన ఏపీ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్

## బగళాముఖి అమ్మవారి ఆలయంలో విశేష పూజలు

## స్వాగతం పలికిన ధర్మకర్తల మండలి చైర్మన్,ఈఓ

బాపట్ల (ప్రజా సీమ)



ప్రసిద్ధిగాంచిన శ్రీ బగళాముఖి అమ్మవారి ఆలయానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్ విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించుకుని అమ్మవారి సన్నిధిలో ప్రశాంతంగా ధ్యానం చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు ఆలయానికి విచ్చేయగానే ధర్మకర్తల మండలి చైర్మన్ కలకోట చక్రధర్ రెడ్డి స్వాగతం పలుకగా వేద పండితులు పూర్ణకుంభముతో వేదమంత్రముల పూర్వకంగా ఆలయం ప్రదక్షిణం గావించి తొలుతగా క్షేత్ర పరిపాలకునికి అర్చనలు జరిపారు. వారికి దేవస్థానం తరపున వేద ఆశీర్వచనం జరిపించి పట్టు శాలువా అమ్మవారి చిత్రపటంతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ స్థాయిలోనే ఈ ఆలయ ప్రఖ్యాతి చేకూరుతుందని అమ్మవారి వైభవం ఎంతోమంది తనకి తెలియచెప్పిన మీదట వెంటనే ఆలయానికి విచ్చేశానని, ఆలయానికి కావలసిన సౌకర్యాల విషయంలో సంపూర్ణ సహకారం అందిస్తామని తెలియ పరిచారు తదుపరి శ్రీ లింగోద్భవ స్వామి వారి దేవస్థానానికి విచ్చేయగా దేవస్థానం ట్రస్ట్ బోర్డు చైర్మన్ పరిమి రామకృష్ణ సాయిబాబు స్వాగతం పలికి ఆలయ అర్చకులు దండి భట్ల శ్రీనివాస శాస్త్రి వెంకటసుబ్బయ్యలు అర్చన కార్యక్రమాలు నిర్వహించి వేద ఆశీర్వచనం జరిపించి తీర్థప్రసాదాలు ఇవ్వడం జరిగిందని దేవస్థానముల ఈవో జి నరసింహామూర్తి తెలియజేశారు.



# పిట్ల వాని పాలెం లో ఘనంగా బిజెపి కార్యాలయం ప్రారంభం,,

బాపట్ల (ప్రజా సీమ)

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పివిఎన్ మాధవ్ సోమవారం ఉదయం పిట్టలవానిపాలెం మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయాన్ని అంగరంగ వైభవంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామస్థాయి నుండి బీజేపీని బలోపేతం చేస్తూ ఆంధ్ర రాష్ట్రంలో కూడా అధికారం దిశగా బిజెపిని నడిపించేలా కార్యకర్తలు సిద్ధమవ్వాలని, రానున్న స్థానిక ఎన్నికల్లో బిజెపికి కేటాయించిన అన్ని స్థానాలలో ఘన విజయం సాధించాలని, గ్రామ గ్రామాన కాషాయ జెండా ఎగిరేలా, బిజెపి విధి విధానాలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు గురించి ప్రజలకు వివరించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పిట్టల వానిపాలెం మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు అక్కల రామిరెడ్డి, మండల యువమోర్చా అధ్యక్షుడు మన్నెం భాను శివప్రసాద్, సీనియర్ బిజెపి నాయకులు, కార్యకర్తలు వందలాదిగా ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.





# ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలి

ప్రొద్దుటూరు జూలై 27 ప్రజా సీమ:

ప్రొద్దుటూరు పట్టణంలోని ట్రాఫిక్ నిర్వహణ, ట్రాఫిక్ సిగ్నల్స్ పనితీరు మరియు రహదారి భద్రతకు సంబంధించిన అంశాలపై మున్సిపల్ కమిషనర్ తూతిక శ్రీనివాస విశ్వనాథ్ అధ్యక్షతన సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రొద్దుటూరు ట్రాఫిక్ సర్కిల్ ఇన్స్పెక్టర్, ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ పాల్గొని పట్టణ ట్రాఫిక్ సమస్యలు, సిగ్నల్స్ నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ చర్యలు మరియు ప్రజలకు సురక్షిత రవాణా కల్పించేందుకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్ ఎం. శ్రీనివాసులు పాల్గొన్నారు.



Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma